జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

**WANTED**
Full time SEO Operator for websites of
Sneha Group of Organizations
willing can contact:8886656884 with profile

సంపుటి 4 సంచిక 189 | హైదరాబాద్, ఏప్రిల్ 28 బుధవారం 2021 | 8 పేజీలు | వెల: 5.00

# ప్రభుత్వం చెప్పేది ఒకటి.. చేసేది ఒకటి..

## తెలంగాణ ప్రభుత్వంపై హైకోర్టు ఆగ్రహం

హైదరాబాద్,ఏప్రిల్ 27, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వంపై హైకోర్టు మరోసారి విరుచుకుపడింది. ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది ఒకటని న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. నైట్ కర్ఫ్యూతో పాటు సమావేశాలను, అన్ని గ్యాదరింగులను 50శాతానికి కుదించాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. కోవిడ్ కంట్రోల్ రూమ్ కోసం మరిన్ని టోల్ ఫ్రీ నెంబర్లను ఏర్పాటు చేయాలని సూచించింది. అంబులెన్స్‌లు అందుబాటులో లేని సమయంలో మృతదేహాలను తరలించడానికి గుర్రాలను వాడాలని న్యాయస్థానం సలహా ఇచ్చింది. అంబులెన్స్ ఆసుపత్రి డ్రైవర్లు చేతివాటం ప్రదర్శించకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొంది.

ఇంకా హైకోర్టు చేసిన వ్యాఖ్యలు ఇవే..

ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు అన్నీ ఆర్టీపీసీఆర్ టెస్టులకోసం వేచి చూడకుండా వైద్యం అందించాలని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వం సరైన అఫిడవిట్‌ను ఫైల్ చేయాలని హితవు పలికింది. వాయు మార్గాలను ఆక్సిజన్ రవాణాకు సిద్ధంగా ఉంచాలని భారత వాయిసేనను హైకోర్టు కోరింది. కేంద్రం కూడా రాష్ట్రానికి సరిపడా ఆక్సిజన్ సరఫరా చేసేలా చూడాలని సలహా ఇచ్చింది. వ్యాక్సినేషన్ డ్రైవ్‌పై కూడా డీజీపీకి కీలక ఆదేశాలు జారీ చేసింది. వృద్ధులకు, వికలాంగులకు వైద్య సదుపాయం సరైన విధంగా చూడాలని సూచించింది. నైట్ షెల్టర్లను, సరైన సౌకర్యాలను కల్పించాలని, ప్రైవేట్ హాస్పిటల్స్‌ను కూడా కోవిడ్ సేవలు అందించే విధంగా ఉత్తర్వులు ఇచ్చి ప్రస్తుత కోవిడ్ హాస్పిటల్స్‌పై ఒత్తిడి తగ్గించాలన్ని ప్రభుత్వాన్ని ధర్మాసనం ఆదేశించింది. రాష్ట్రంలో కేవలం నాలుగే సోషియల్ డిస్టెన్స్ కేసులు నమోదు చేయడం హాస్యాస్పదంగా ఉందని మండిపడింది. పోలీసులకు మాస్క్ కంపల్సరీ చేయమన్న హైకోర్టు.. పూర్తి నివేదిక సమర్పించాలని ప్రభుత్వాన్ని మరోసారి ఆదేశించింది. తదుపరి విచారణ మే 5కి వాయిదా వేసింది.




పోలీస్ శాఖ సమర్పించిన నివేదికపై హైకోర్టు అసహనం

పోలీస్ శాఖ సమర్పించిన నివేదికపై కూడా హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. యావత్ రాష్ట్రంలో కేవలం నాలుగే సోషియల్ డిస్టెన్స్ కేసులు నమోదు చేయడం హాస్యాస్పదంగా ఉందని మండిపడింది. మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై ఎన్నికల అధికారి ఎలాంటి చర్యలు తీసుకున్నారో నివేదిక సమర్పించాలని ఈసీకి హైకోర్టు ఆదేశించింది. కోర్టు ఇచ్చిన ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వానికి చివరి అవకాశం ఇస్తున్నామని హైకోర్టు పేర్కొంది.



## తెలంగాణకు సరిపడా
## టీకాలు ఇస్తాం : భారత్ బయోటెక్

హైదరాబాద్,ఏప్రిల్ 27, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రజలకు సరిపడా కొవిడ్ టీకాలు ఇస్తామని భారత్ బయోటెక్ సీఎండీ కృష్ణ ఎల్ల స్పష్టం చేశారు. తాత్కాలిక సచివాలయం బీఆర్కే భవన్‌లో భారత్ బయోటెక్ సీఎండీ కృష్ణ ఎల్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో కొవాగ్జిన్ టీకాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎస్ సోమేశ్ కుమార్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు భారత్ బయోటెక్ ఎండీతో సమావేశమయ్యాను అని తెలిపారు. అందరికీ ఉచితంగా టీకా ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. ఈ క్రమంలో వీలైనన్నీ ఎక్కువ డోసులు రాష్ట్రానికి ఇవ్వాలని కృష్ణ ఎల్లకు సీఎస్ విజ్ఞప్తి చేశారు. ఇందుకు భారత్ బయోటెక్ ఎండీ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రానికి ఎక్కువ టీకాలు ఇస్తామని కృష్ణ ఎల్ల స్పష్టం చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ కరోనా టీకా ఉచితంగా ఇస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రజల ప్రాణాల కంటే డబ్బు ముఖ్యం కాదు అని తేల్చిచెప్పారు. వ్యాక్సినేషన్ కోసం దాదాపు రూ. 2,500 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. వ్యాక్సినేషన్ కోసం ఇప్పటికే అధికారులను ఆదేశించామని సీఎం తెలిపారు. ఇప్పటికే భారత్ బయోటెక్ వాక్సినేషన్ తయారీ చేస్తున్నదని, రెడ్డీ ల్యాబ్స్ తో సహా మరికొన్ని సంస్థలు వాక్సినేషన్ తయారీకి ముందుకు వచ్చాయని, కాబట్టి వాక్సినేషన్ విషయంలో ఎలాంటి ఇబ్బంది వుండబోదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## మంత్రి పదవికి రాజీనామా చేస్తా: ఎర్రబెల్లి



వరంగల్,ఏప్రిల్ 27, ప్రజాపాలన ప్రతినిధి: ఆరునెలల్లో టెక్స్ టైల్ పార్క్ పనులు ప్రారంభిస్తాం లేదంటే మంత్రి పదవికి రాజీనామా చేస్తానని మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎంపీ రేవంత్రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితమన్నారు. గిరిజన యూనివర్సిటీ కోసం భూమిని కేటాయించాము... కానీ కేంద్ర ప్రభుత్వం గిరిజన యూనివర్సిటీ మంజూరు చేయడం లేదని చెప్పారు. కోచ్ ఫ్యాక్టరీ కోసం నిరంతర పోరాటం చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వనికి సహకరించడం లేదని మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు పేర్కొన్నారు.

## ఝూరగాళ్లతో
## జాగ్రత్తగా ఉండాలి : మంత్రి హరీష్ రావు



సిద్దిపేట,ఏప్రిల్ 27, ప్రజాపాలన ప్రతినిధి: బీజేపీ నాయకుల కల్లిబొల్లి మాటలు నమ్మొద్దు.. ఝూరగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని మంత్రి హరీష్ రావు సిద్దిపేట ఓటర్లకు సూచించారు. సిద్దిపేట మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా లింగారెడ్డిపల్లి, రేణుక నగర్ వార్డుల్లో హరీష్ రావు ప్రచారం నిర్వహించారు.తెలంగాణకు కేంద్రం రూ. 135 కోట్లు ఇచ్చిందని బీజేపీ నాయకులు ప్రచారం చేస్తున్నారు. కానీ కేంద్రం తెలంగాణకు రూ. 135 ఇచ్చిన దాఖలాలు లేవని మంత్రి స్పష్టం చేశారు. బీజేపీ ప్రభుత్వంలో అన్ని ధరలు పెరిగాయన్నారు. పెరిగిన ధరలతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కరోనా సమయంలో ప్రజలను ఆదుకోని నాయకులు.. ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. దళితుల కోసం ఈ ఏడాది బడ్జెట్‌లో రూ. వెయ్యి కోట్లతో సీఎం దళిత్ ఎంపవర్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు నామినేటేడ్ పదవులు ఇచ్చి గౌరవించుకుంటామని మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

## తెలంగాణలో ఆక్సిజన్ కొరత లేదు:ఈటల



హైదరాబాద్,ఏప్రిల్ 27, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణలో ఆక్సిజన్ కొరత లేదని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. ఆర్మీ సాయంతో ఆక్సిజన్ రవాణా చేసుకున్నట్లు తెలిపారు. అన్ని జిల్లాలకు ఆక్సిజన్‌ను రవాణా చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రానికి రోజుకు 270 టన్నుల ఆక్సిజన్ అవసరం కాగా రోజుకు 400 టన్నుల ఆక్సిజన్ వచ్చేలా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా 5.76 లక్షల లీటర్ల ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేస్తున్నామన్నారు. ఆక్సిజన్ పర్యవేక్షణకు ఐఏఎస్ అధికారులను నియమించినట్లు వివరించారు. 10 వేల బెడ్స్‌కు ఆక్సిజన్ సదుపాయం కల్పించినట్లు చెప్పారు. గాంధీలో అదనంగా మరో 400 ఆక్సిజన్ బెడ్లు, టిమ్స్‌లో అదనంగా 300, నాచారం ఈఎస్ఐ ఆస్పత్రిలో 350, నిమ్స్‌లో అదనంగా మరో 200 ఆక్సిజన్ బెడ్లు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా వారంలో మరో 3,500 ఆక్సిజన్ బెడ్లు అందుబాటులోకి రానున్నట్లు వెల్లడించారు.

కరోనా కేసుల పెరుగుదల అంతగా లేదు..

రాష్ట్రంలో కరోనా కేసుల పెరుగుదల అంతగా లేదని, మహారాష్ట్రలోనూ కరోనా కేసులు తగ్గుముఖం పడుతున్నట్లు మంత్రి తెలిపారు. రోగులు పెరిగినా ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆస్పత్రుల్లో సిబ్బంది కొరత లేకుండా నియామకాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. హెూం ఐసోలేషన్‌లో ఉన్న వారిని (మిగతా 2లో...)

## కరోనాపై ఇదీ మా ప్లాన్.. సుప్రీంకు కేంద్రం 200 పేజీల అఫిడవిట్



న్యూఢిల్లీ, ఏప్రిల్ 27, ప్రజాపాలన ప్రతినిధి:కరోనాపై జాతీయ ప్రణాళికను మంగళవారం కోర్టుకు సమర్పించింది కేంద్ర ప్రభుత్వం. మహమ్మారి సంక్షోభ సమయంలో అత్యవసర వస్తువులు, సేవల పంపిణీకి సంబంధించి తన ప్రణాళికలో వివరించింది. మొత్తం 200 పేజీల అఫిడవిట్‌ను సుప్రీంకు కేంద్రం సమర్పించింది. అయితే ఇందులో రోజువారీ తీసుకుంటున్న చర్యల గురించి వివరాలు లేవు. ప్రస్తుతం ఉన్న అసాధారణ పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వ చట్టబద్ధ సంస్థలు, ఇతరులు సందర్భాన్ని బట్టి నిర్ణయాలు తీసుకునే విధంగా నిర్ణయాధికారాన్ని వారికే అప్పగించినట్లు అఫిడవిట్‌లో కేంద్రం స్పష్టం చేసింది.దేశంలో కరోనా సంక్షోభాన్ని సుమోటాగా స్వీకరించిన అత్యున్నత న్యాయస్థానం.. దీనిపై జాతీయ ప్రణాళిక సమర్పించాల్సిందిగా కేంద్రాన్ని ఆదేశించిన విషయం తెలిసిందే. ఆక్సిజన్‌తోపాటు ఇతర అత్యవసర మందులు, వ్యాక్సిన్‌ల పంపిణీకి సంబంధించి ఎలాంటి చర్యలు చేపట్టారో చెప్పాల్సిందిగా సుప్రీంకోర్టు ఆదేశించింది. దేశంలో ఆక్సిజన్ ఉత్పత్తిని, పంపిణీని మెరుగుపరచడానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని అఫిడవిట్‌లో కేంద్రం తెలిపింది.

## ఎన్నికల విజయోత్సవ ర్యాలీలపై ఈసీ నిషేధం

న్యూఢిల్లీ,ఏప్రిల్ 27, ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో కరోనా కేసులు పెరుగుతున్న వేళ కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల విజయోత్సవ ర్యాలీలపై ఎన్నికల సంఘం నిషేధం విధించింది. ఈ మేరకు మంగళవారం ఈసీ ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల కేంద్ర పాలిత ప్రాంతం సహా తమిళనాడు, కేరళ, అసోంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ పూర్తికాగా.. పశ్చిమ బెంగాల్‌లో కొనసాగుతున్నాయి. అలాగే పలు రాష్ట్రాల్లోనూ పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు జరిగాయి. మే 2న తేదీన ఎన్నికల ఫలితాలను ఈసీ ప్రకటించనుంది.ప్రస్తుతం దేశంలో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో విజయోత్సవ ర్యాలీలపై ఆంక్షలు విధించింది. ఇప్పటికే ఎన్నికల్లో కొవిడ్ నిబంధనల అమలు విషయంలో మద్రాస్ హైకోర్టు ఎన్నికల కమిషన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. కొవిడ్ కేసులు కొనసాగుతున్నప్పటికీ ర్యాలీలు, రోడ్‌షోల్లో ఆంక్షల అమలులో పూర్తిగా విఫలమైందని, 'కరోనా సెకండ్ వేవ్‌కు ఏకైక కారణం ఈసీ అని, ఇందుకు అధికారులపై హత్య కేసు నమోదు చేయాలని' న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు.కనీసం కొవిడ్ నిబంధనలు కచ్చితంగా పాటించేలా ఎన్నికల సంఘం సరైన ప్రణాళికలు అవలంబించకపోతే మే 2వ తేదీన జరిగే ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిలిపివేస్తామని హెచ్చరించింది.




ఈ మేరకు ఓట్ల లెక్కింపునకు ముందు కొవిడ్ ప్రోటోకాల్స్ ఎలా అమలు చేస్తారా బ్లూప్రింట్ సిద్ధం చేయాలని ఆదేశించింది. ఈ క్రమంలో ఈసీ కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు సంబంధిత రిటర్నింగ్ అధికారి నుంచి ధ్రువీకరణ పత్రం పొందేందుకు విజేతతో పాటు మరో ఇద్దరికి అవకాశం కల్పించింది. కరోనా వ్యాప్తి కట్టడిలో భాగంగా అన్ని రాజకీయ పార్టీలు, నేతలు ఈ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించింది.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# బాధితులతో జవాబుదారీగా వ్యవహరించాలి: పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్



పాలేరు ఏప్రిల్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) :ఖమ్మం జిల్లా:- పాలేరు నియోజకవర్గ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లను పోలీస్ కమిషనర్. విష్ణు యస్. వారియర్.పరిశీలించారు..ఫిర్యాదుదారుల అత్మగౌరవనికి. భగం కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతయుతమైన విధులు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ పోలీస్ సిబ్బందికి ఆదేశించారు. మంగళవారం ఖమ్మం రూరల్ డివిజన్ పరిధిలోని లిఖమ్మం రూరల్, కూసుమంచి , నేలకొండపల్లి, ముదిగొండ, తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్లనులి ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ పనితీరు, రికార్డులను పరిశీలించారు. ఇప్పటివరకు నమోదు అయిన కేసులల్లో దీర్ఘకాలిక పెండింగ్ కేసులపై సమీక్షించారు. కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.పెండింగ్ కేసుల్లో జాప్యం లేకుండా దర్యాప్తు పూర్తిచేసి చార్జ్ షీట్ దఖాలు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. పోలీస్ స్టేషన్లకు చేరుకున్న పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ లో రిసెప్షన్ స్టాప్, స్టేషన్ రైటర్స్, క్రైమ్ రైటర్స్, బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ కార్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ , టెక్నికల్ టీమ్, క్రైమ్ స్టాప్ తదితర విభాగాలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని వారి యొక్క విధివిధానాలను అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో ఏ పోలీస్ స్టేషన్ కు వెళ్లిన ఒకేవిధమైన స్పందన, ఏకీకృత సేవలు అందుస్తూ పారదర్శకతను విస్తరింపజేయడం పోలీసుల లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు సూచించారు.కరోనా ఉధృతి పరిస్థితులలో స్వీయ జాగ్రత్తలు పాటిస్తూ .. మీఆరోగ్యం కాపాడుకున్నప్పుడే ప్రజలకు మెరుగైన సేవ చేయగలుగుతారని ఈ సందర్భంగా సూచించారు. అదేవిధంగా పోలీస్ సిబ్బంది వారి కుటుంబాలు వ్యాక్సినేషన్ వేయించుకోవాలని,తద్వారా పోలీస్ కుటుంబాలు కరోనా బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు.రికార్డుల నిర్వహణ క్రమపద్ధతిలో వుండాలని , అవసరమైన వస్తువులనుక్రమపద్ధతిలో పెట్టడం, పోలీస్ స్టేషన్ల స్టేషనరీ విభాగం పరిశుభ్రంగా వుండాలని సూచించారు.

## వరి ధాన్యం శుభ్రపరిచే యాంత్రాలు పంపిణి.




మంచిర్యల జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 27, ప్రజాపాలన:రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాణ్యమైన వరి ధాన్యం కొనుగోలు సంబంధించిన ధాన్యం శుభ్రపరిచే యంత్రపరికరాలను జిల్లాలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల యాజమానులకు జిల్లా మార్కెటింగ్ శాఖ కార్యాలయం ఆవరణలో మంగళవారం చెన్నూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బాల్క సుమన్ మంగళవారం పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత, జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి, మంచిర్యాల, బెల్లం పల్లి నియోజకవర్గాల శాసన సభ్యులు దివాకర్రావు , దుర్గం చిన్నయ్యలు అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం శుభ్రపరిచే యాంత్రాలను ఐకేపి ద్వారా జిల్లాలో 40 యాంత్రాలను ఈ రోజు అందించడం జరింగిందని తెలిపారు.. ఈ యాంత్రాల ద్వారా రైతులకు సమయం ఆదా అవుతుందని ,త్వరగా వడ్ల శుభ్రం గా అవుతాయని అన్నారు. రైతుల మేలు కోరి ఇలాంటి యాంత్రాలను కొనుగోలు చేయ్యడం జరిగిందని అన్నారు. ఇక నుండి రైతులు తప్పలు ,తాలు పేరుతో రైతుల ధాన్యం నుండి ఎలాంటి తరుగు లేకుండా మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శేషద్రి, మార్కెటింగ్ శాఖ అధికారి గజనంద్. వరి కొనుగోలు కేంద్రాల యజమానులు సంబంధిత శాఖ అధికారులు.

## కరోనాతో విలేఖరి మృతి



మంచిర్యల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్27, ప్రజాపాలన :మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన హిందీ మిలాప్ దిన పత్రిక విలేఖరి కొండ శ్రీనివాస్ గౌడ్ కరోనా బారిన పడి కరీంనగర్ లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. కుటుంబ సభ్యులు మంచిర్యాల గోదావరి నదీతీరంలో శ్రీనివాస్ గౌడ్ కు దహనసం స్కారాలు నిర్వహించగా మంచిర్యాల మున్సిపాలిటీ చైర్మన్ ముఖేష్ గౌడ్ ఆధ్వర్యంలో కరోనా నిబంధనలు పాటిస్తూ దహన సంస్కారాలు పూర్తి చేశారు. విలేకరి మృతి చెందిన విషయాన్ని తెలుసుకునిజిల్లా కేంద్రంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు గోదావరి నది తీరం వద్ద కు వెళ్లి శ్రీనివాస్ గౌడ్ కు కడసారి వీడ్కోలు పలికారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పేర్కొంటూ మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు రామకృష్ణ పూర్ లో శ్రీనివాస్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని జర్నలిస్ట్ సంఘాల నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు కోరారు. మృతునికి బార్య ఒక కూతురు, కొడుకు ఉన్నారు.

## కరోనా టీకాను ప్రతి ఒక్కరూ తీసుకోవాలి:కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి



మేడిపల్లి, ఏప్రిల్27 (ప్రజాపాలన ప్రతినిధి)కరోనా టీకాను 45 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ విధిగా తీసుకోవాలని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి ప్రజలకు సూచించారు. కార్పొరేషన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. కరోనా టీకా వేయించుకున్న వారికి సలహాలు,సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పద్మా రెడ్డి మాట్లాడుతూ కరోనా వైరస్ వ్యాప్తి రెండో దశ విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ముఖాలకు మాస్కులు, సామాజిక దూరం పాటిస్తూ, కరోనా వైరస్ వ్యాప్తి కట్టడికి ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సిసి కెమెరాల ఏర్పాటుకు ఆర్థిక సాయం

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండలంలోని తుర్కపల్లి గ్రామానికి చెందిన తుమ్మల సంజయ్ వీరారెడ్డి ట్రస్ట్ చైర్మన్ యుగంధర్ రెడ్డి పైల్వాన్ పురం సర్పంచ్ తుమ్మల వెంకటరెడ్డి వారి సొంత గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి స్థానిక పోలీస్ స్టేషన్లో ఒక్కొక్కరు లక్ష రూపాయలు చొప్పున మంగళవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్ రాజు మత్స్యగిరి గుట్ట చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి ఎంపిటిసి తుమ్మల వెంకటరెడ్డి సర్పంచులు శివశాంతి రెడ్డి,వంగాల బిక్షపతి గౌడ్,జక్కా వెంకట్ రెడ్డి,తుర్కపల్లి మాధవి సురేందర్,చిట్టెడి జయమ్మ జనార్ధన్,సోలిపురం సాగర్ రెడ్డి,ఎన్ఆర్ఐ సోలిపురం శ్రీకాంత్ రెడ్డి తదితరులు సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆర్థిక సాయం చేయనున్నట్లు సిఐ శ్రీనివాస్ ఎస్ ఐ రాఘవేంద్ర గౌడ్ తెలిపారు.




## టీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మంగళవారం రోజున టిఆర్ఎస్ పార్టీ 20 వ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణా సాధించి ఆత్మగౌరవాన్ని చాటిన గులాబీ జెండా ను వెల్వర్తి గ్రామంలోని టిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఆధ్వర్యంలో కలుకురి రాములు పార్టీ జెండాను ఎగరవేయడం జరిగింది.ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాలను ప్రజలకు కార్యకర్తలకు తెలియజేయడం జరిగింది. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరే విధంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు బుడిగె కలమ్మ,పరకాల కవిత,కడవెరీ సరోజ, వేముల విజయలక్ష్మి,గన్న బోయిన కవిత,గుర్రాల రాములు,పార్టీ ఉపాధ్యక్షులు పిట్టల కుమార్,ముదిరాజ్ గుణగంటి రాములు, మత్స్య శాఖ చైర్మన్ వెంకటేశం ముదిరాజ్, ముదిరాజ్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల ప్రవీణ్, విద్యా కమిటీ చైర్మన్ కడ వేరి యాదగిరి,పరకాల వెంకటేశం,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గట్టు పాపయ్య,కలుకురీ లక్ష్మయ్య,చెవ్వ చంద్రయ్య, రాసమల్ల సత్తయ్య, యువజన సంఘం కన్వీనర్ నాగలి యాదగిరి, ఉపాధ్యక్షులు మల్లం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్



మేడిపల్లి, ఏప్రిల్27 (ప్రజాపాలన ప్రతినిధి) టీఆర్ఎస్ పార్టీ 20వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్ టీఆర్ఎస్ సీనియర్ నాయకులు పల్లె నర్సింగ్ రావు ఇంటి పైన ఏర్పాటు చేసిన గులాబీ జెండా వందన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ హాజరై జెండాను ఎగురవేసి వందనం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన జెండా గులాబీ జెండా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిలకా నగర్ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బన్నాల ప్రవీణ్ ముదిర్జాజ్, సీనియర్ నాయకులు ఏదుల కొండల్ రెడ్డి, మాన శేఖర్, పల్లె రాములు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఆక్సిజన్ కొరత లేదు:ఈటల

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి నిత్యం రెండుసార్లు పరిశీలించి వాళ్ల ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవాల్సిందేనని ఆరోగ్య కార్యకర్తలను ఆదేశించామన్నారు. పరిస్థితి తీవ్రంగా ఉంటే ఆస్పత్రికి రికమెండ్ చేయాలన్నారు. ప్రభుత్వ పరంగా ఉన్న ఐసోలేషన్ కేంద్రాల్లో చికిత్స కొనసాగుతుందన్నారు. గతంలోలాగా 14 రోజులు ఉంచుకోకుండా రోగి పరిస్థితి మెరుగ్గా ఉందని నివేదిక వస్తే కొద్ది కిందిస్థాయి సెంటర్లకు వారిని మార్చే యోచన చేస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు..

ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రైవేటు ఆస్పత్రులు లాభాపేక్షతో వ్యవహరించడం సరికాదని మంత్రి అన్నారు. ఇటు ఉద్యోగుల కార్డును అంగీకరించక, అటు ఇన్సూరెన్స్‌ను అంగీకరించక.. రెమ్‌డిసివిర్, ఆక్సిజన్ తెచ్చుకోవాలని, కొవిడ్‌తో చనిపోతే డబ్బులు కట్టందే మృతదేహాన్ని అప్పగించం అంటూ ఇలా నానా ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందన్నారు. ప్రభుత్వ ఆదేశాలు, జీవోలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ర్యాపిడ్ టెస్టుకు రూ.500 మాత్రమే వసూలు చేయాలి. ఇంటికెళ్లి శాంపిల్ సేకరిస్తే రూ.750 వసూలు చేయాలి. మామూలు బెడ్లకు పర్ బెడ్ పర్ డే రూ. 4 వేలు. అదే ఐసీయూలో వెంటిలేటర్ లేని బెడ్‌కు రూ.7,500, ఐసీయూలో వెంటిలేటర్‌పై ఉంటే బెడ్‌కు రూ.9 వేలు మాత్రమే వసూలు చేయాలన్నారు. ఇదే అనువుగా రోగుల భయాందోళనను క్యాష్ చేసుకుంటామంటే సహించేది లేదన్నారు.

## బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలి:విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



వికారాబాద్ ఏప్రిల్ 27 ప్రజా పాలన బ్యూరో : వికారాబాద్ -తాండూరు రోడ్డు భాగంలో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశించారు. మంగళవారం మంత్రి తాండూరు పర్యటనకు వెళ్తూ మార్గమధ్యలో బ్రిడ్జి పనులను పరిశీలించారు. గతంలో వర్షాలు పడ్డప్పుడు పలుమార్లు రాకపోకలకు అంతరాయం ఏర్పడినందున మళ్ళీ అలాంటి పరిస్థితులు రాకుండా పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. మాంసాన్ పల్లి పెద్ద తాండ వాగు వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని, అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. మంత్రితో పాటుగా కలెక్టర్ పౌసుమి బసు, జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, అధికారులు ఉన్నారు.

## మంచి నీటి సమస్య లేకుండా చూడాలి:కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్రావు



వేండి వల్లి, ఏప్రిల్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) : రామంతాపూర్ డివిజన్లో మంచి నీళ్ల సమస్య లేకుండా చూడాలని స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు వాటర్ అధికారులకు సూచించారు. డివిజన్లోని రామ్ శంకర్ నగర్ రోడ్ నెంబర్ 2,4,5 లలో మంచినీళ్లు సరిగా రావడంలేదని కాలనీవాసులు కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు దృష్టికి తీసుకొచ్చారు. ఈ మేరకు స్పందించిన కార్పొరేటర్ వాటర్ అధికారులు మేనేజర్ సాయిబాబా, లైన్మెన్ కిషన్ తో కలిసి ఆ కాలనీలో పర్యటించారు. ఇక్కడ నెలకొన్న మంచినీళ్ల సమస్యను త్వరగా పరిష్కరించాలని కార్పొరేటర్ వాటర్ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బండారు వెంకట్ రావు, ప్రధాన కార్యదర్శి సంకురీ కుమారస్వామి నాయకులు ఉలుగొండ నారాయణ దాస్, రేవు నరసింహ, పడీగం నాగేష్, శైలేందర్, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా అత్యాధునిక ఆరోగ్య పరీక్షలు : ఎమ్మెల్యే



పటాన్ చేరు, ఏప్రిల్ 27, ప్రజాపాలన ప్రతినిధి:పటాన్ చేరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యంతో పాటు అత్యాధునిక ఆరోగ్య పరీక్షలు సైతం ఉచితంగా లభించనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన తెలంగాణ డయాగ్నొస్టిక్ సెంటర్ కార్యక్రమంలో భాగంగా పటాన్చెరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో మినీ హబ్ పాటు చేస్తూ ఉత్తర్వులు జారి అయ్యాయి,ఈ మేరకు స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మంగళవారం సాయంత్రం సంబంధిత అధికారులతో కలిసి ఏరియా ఆస్పత్రిలో డయాగ్నొస్టిక్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య రంగాన్ని పటిష్టం చేయడంలో భాగంగా ప్రభుత్వ ఆస్పత్రిలో డయాగ్నోస్టిక్ సెంటర్లు ఏర్పాటు చేసి ఉచితంగా అత్యాధునిక ఆరోగ్య పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. వైద్యం కోసం వచ్చే నిరుపేద ప్రజలకు ఆరోగ్య పరీక్షలు భారం కాకూడదు అన్న లక్ష్యంతో ప్రభుత్వం వీటిని ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన పనులు ప్రారంభం కానున్నట్లు ఆయన తెలిపారు.

## వలిగొండ మండలంలో 25 మందికి కరోనా పాజిటివ్

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని వేములకొండ,వర్కట్ పల్లి,వలిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో సోమవారం 144 మందికి కరోనా ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించగా అందులో 25 మందికి పాజిటివ్ నిర్ధారణ అయిందని,వారికి కరోనా పట్ల తీసుకోవాలిసిన జాగ్రత్తలు తెలిపి,వారిని హోమ్ క్వారెంటైన్ చేశామని డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు.

## 20వ టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల కేంద్రంలో మంగళవారం టిఆర్ఎస్ పార్టీ 20వ ఆవిర్భావ దినోత్సవం సందర్భముగా మండల పార్టీ కార్యాలయంలో టిఆర్ఎస్ మండల కమిటి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైళ్ల రాజవర్ధన్ రెడ్డి పార్టీ జెండాను కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవవేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దేగల పాండు యాదవ్ నాయకులు మామిల్ల రత్నయ్య,గూడూరు శివశాంత్ రెడ్డి,చెరుకు శివయ్య,సంజీవరెడ్డి,సత్యనారాయణ,ప్రభాకర్,రవీంద్ర,రమేష్,బాలకృష్ణ రెడ్డి,సలీం తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తెరాస పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### పార్టీ జెండాను ఆవిష్కరించిన జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత



జగిత్యాల, ఏప్రిల్ 27 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల రూరల్ మండల్ గోపాల్రావు పేట్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ 20వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేశ్ జెండాను ఆవిష్కరించారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అసువులు బాసిన అమరవీరులకు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డకి ఉద్యమ కారులకు తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ 20వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఏ లక్ష్యం కోసం అయితే పోరాడారో తెలంగాణ ఏర్పాటు తర్వాత ఆ లక్ష్య సాధనలో అడుగులు ముందుకు వేస్తున్నారని అన్నారు. 14 ఏళ్ల ఉద్యమ పోరాటం తర్వాత సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఏడేళ్ల పరిపాలనలో ప్రతి తెలంగాణ వ్యక్తి ముఖంలో చిరునవ్వు చూడాలని ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు నేడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్య సాధనను చేరుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రౌతు జయ ఉప సర్పంచ్ బొడ్డు బుచ్చన్న మాజీ వైస్ ఎంపిపి గంగం మహేష్ వార్డు సభ్యులు తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెరాస 20వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు...



బీరుపూర్, ఏప్రిల్ 27 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండలంలోని బీరుపూర్ తుంగర్ కొల్వాయి కమ్మునూర్ నర్సింహులపల్లి తదితర గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ 20వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ జెండాలను ఎగరేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు నారపాక రమేష్ గ్రామశాఖ అధ్యక్షుడు పుదూరి సుధాకర్ ముప్పాల రాంచందర్ రావు ఘర్షకుర్తి శిల్పరమేష్ ముక్క శంకర్ కోలుముల రమణ నల్ల మహిపాల్ రెడ్డి ఏలుగందుల లక్ష్మీ అనిల్ రిక్కల ప్రభాకర్ పర్వతం రమేష్ గంగధరి సంతోష్ అజ్మీర ప్రభాకర్ బోడ సాగర్ ఏసుదాసు శీలం రమేష్ రామకిస్టు గంగాధర్ రామచంద్రమ్ గుండ సురేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సమితి 20వ ఆవిర్భావ దినోత్సవం



సారంగాపూర్, ఏప్రిల్ 27 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండలంలోని లక్ష్మిదేవిపల్లి సారంగాపూర్ తదితర గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోలా జమునశ్రీనివాస్ జడ్పీటిసి మనోహర్ రెడ్డి గుర్రాల రాజేందర్ రెడ్డి ప్యాక్స్ ఛైర్మన్ ఏలేటి నర్సింహారెడ్డి కొండ ప్రభాకర్ ఎడ్మల లక్ష్మారెడ్డి భూక్య లావణ్య జోగినపల్లి సుధాకర్ రావు సోల్లు సురేందర్ సంతోష్ నాయకులు మరికంటి మల్లేశం సాంబరి గంగాధర్ నిజానపురం గంగరాజం మ్యాకల శేఖర్ ముతూనూరి శంకర్ భూక్య గంగాధర్ ఏలేటి రాజేశ్వర్ రెడ్డి భూతగడ్డ ఆంజనేయులు మతులపురం ఉపేందర్ సట్ట రాజేశం మనుక రాజం తదితరులు పాల్గోన్నారు.

## గ్రామంలోని విధుల్లో శానిటేషన్ స్ప్రే...



బీరుపూర్, ఏప్రిల్ 27 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండలం మంగేల గ్రామంలోని విధుల్లో బ్లీచింగ్ పౌడర్ సోడియం హైపో క్లోరైడ్ ద్రావణాన్ని పీచుకారి చేశారు. కరోనా సెకండ్ వేవ్ విజృంభిస్తున్న తరుణంలో ప్రత్యేక పారిశుధ్య కరేక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చుంచు శారదనరేందర్ జడ్పీటీసీ పాత పద్మరమేష్ వైస్ ఎంపీపీ బల్మూరి లక్ష్మణ్ రావు ఉప సర్పంచ్ వార్డ్ మెంబెర్ గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## కరోన బాధితులకు నిత్యావసర వస్తులు పంపిణీ

జిన్నారం, ఏప్రిల్ 27, ప్రజాపాలన ప్రతినిధి:తెరాస పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నీలం మధు ముదిరాజ్ యువసేన ఆధ్వర్యంలో ఉట్ల,దాదిగూడ గ్రామాల్లో కరోన రోగులకు శానీటేజార్ లు, మాస్కులు, బియ్యం ,గుడ్ల ట్రేలు,టమాటలు, ఉల్లిగడ్డలు ,పచ్చిమిర్చి,కురకాయలు , దొండకాయలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉట్ల సర్పంచ్ కొరివి ఆంజనేయులు, ముదిరాజ్ సంఘ మాజీ అధ్యక్షుడు సుంకర బోయిన మహేష్ పూజారి బిక్షపతి నీలం యువసేన సభ్యులు, బుషిగారి బిక్షపతి, బుషి గారి శ్రీశేలం, తదితరులు పాల్గొన్నారు.



# అపర చాణక్యుడి పాచిక పారేనా..?



సిద్దిపేట(ప్రజాపాలన ప్రతినిధి) :సిద్దిపేట అంటేనే హరీష్ రావు ,హరీష్ రావు అంటేనే సిద్దిపేట అని అధికార పార్టీ టి ఆర్ ఎస్ కార్యకర్తలే కాదు రాష్ట్ర నాయకులు సైతం ఎన్నో సందర్భాలలో చెపుతుంటారు సిద్దిపేటపై హరీష్ రావుకు ఉన్న ప్రేమో,మమకారమో మాత్రమే దీనికి కారణం కాదు ఇది నా సొంతగడ్డ,ఇంట గెలిచినవాడే రచ్చ గెలవడానికి అర్హుడు అన్నదే మేనమామ స్ఫూర్తి.మన హరీషుడు ఇంటా గెలిచాడు, రచ్చా గెలిచి చూపించాడు.ఇక సిద్దిపేట పురపోరులో ఈ అపర చాణక్యుడు పాచికల మీద పాచికలు విసురుతున్నాడు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నాటినుంచే సిద్దిపేట పట్టణంలో దాదాపు అన్ని వీధులలో తారు రోడ్లు వేయించడం మొదలుపెట్టి త్వరితగతిన అన్ని పూర్తి అయ్యే స్థితిలో కి తేవడం,కోమటిచెరువును ఒక గొప్ప పర్యాటక ప్రదేశంగా తీర్చి దిద్దడం,సమీకృత మార్కెట్ భవనం,త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ మంజూరు,అధునాతనమైన గ్రంథాలయం మంజూరు,నెక్లేస్ రోడ్డు నిర్మాణం,మ్యూజికల్ ఫౌంటెన్,రోడ్డు కూడళ్లలో వాటర్ ఫౌంటెన్ లు,పాత బస్టాండ్ ఆధునీకరణ ఇలా చాలా కార్యక్రమాలు,కట్టడాలు నిర్మించిన ఘనత మంత్రి హరీష్ రావుదే అయితే ఇదంతా నాణేనికి ఒకవైపే రెండవ వైపు హరీష్ రావు పై విమర్శలు లేకపోలేదు.

విమర్శలు

ప్రధానంగా మంత్రి హరీష్ రావు పై వచ్చే విమర్శలలో మొదటిది.కమర్షియల్ మంత్రి అని ఏ పని చేసిన లాభం లేనిదే ముందడుగు వేయరు అన్నది విమర్శకుల వాదన,ఆ వాదనకు బలం చేకూర్చేలా కోమటిచెరువు లాంటి అభివృద్ధి చేశామని చెపుతున్న ప్రతీ పనిలో తనవారికి దక్కేలా మంత్రి గారు చేశారన్నది విపక్షాల వాదన.ఇంతగా అభివృద్ధి చేశామని చెప్పుకున్న వాటి వల్ల ఎంతమందికి ఉపాధి అవకాశాలు దొరికాయి అన్నది

మరో వాదన.ఇదే విషయం ఎన్నికలలో ప్రచారానికి వచ్చిన బీజేపీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు పదే పదే ప్రస్తావించారు. ఒక చెరువు సుందరీకరణకు ఇన్ని కోట్లు కేటాయించడం,దాని వల్ల ఎంతమంది యువతకు ఉపాధి లభించింది, అసలు యువతకు ఉపాధి విషయంలో ఇప్పటి వరకు ఒక్క కంపెనీ నైనా తెచ్చారా ? లేదా కుటీర పరిశ్రమ లనైన ప్రోత్సహించారా అన్నది విపక్షాల వాదన,ఏదేమైనా విపక్షాలు కొంత బలపడ్డాయి అన్నది వాస్తవమే అయినప్పటికీ అపర చాణక్యుడి ముందు దిగదుడుపే అంటున్నాయి గులాబీ శ్రేణులు, స్వతంత్రులు కూడా మేమేం తక్కువ తినలేదు అని పోటీలో ఉన్నా ఒకవేళ గెలిస్తే మళ్ళీ మంత్రి పంచనే చేరతారన్న అపవాదు జనాలలో బలంగానే ఉంది.చివరగా మంత్రంటే అభిమానం ఉన్నా కూడా అధికార పార్టీలో స్థానిక నేతలపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నది సుస్పష్టం, అందుకే ఈమారు ఎక్కువమంది కొత్త వారికి మంత్రి అవకాశం ఇచ్చారన్నది విమర్శకుల వాదన.30 న ఓటరు నాడిని బట్టే పురపాలక భవనంపై ఏ జెండా ఎగురుతుందో తెలియనుంది

## సిద్దిపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి తెర

**కోవిడ్ ఉన్నా వాడి వేడిగా అన్నిపార్టీల ప్రచారం**

**చాలా చోట్ల తీవ్రమైన పోటీ ఉండే అవకాశం,బలపడ్డ విపక్షాలు,స్వతంత్రులు**

**అధికార పార్టీలో ఎక్కువ కొత్త అభ్యర్థులు కావడంతో మంత్రి ప్రచారంపైనే ఆశలు**

సిద్దిపేట(ప్రజాపాలన ప్రతినిధి) :ప్రచారం ముగిసింది,ఇక మిగిలింది ప్రలోభాలు,పంపిణీ పర్వమేనా? అన్నది రాజకీయ విశ్లేషకుల వాదన,ఈసారి పోటీ తీవ్రంగా ఉండడం,అటు అధికార పార్టీలో ఎక్కువ శాతం కొత్త అభ్యర్థులు కావడం భాధ్యత మొత్తం మంత్రిపైనే పడడంతో మంత్రి హరీష్ రావు సుడిగాలి పర్యటనలు చేసి అధికార పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం చేశారు. ఇదే సమయంలో విపక్షాలలో కాంగ్రెస్ బలహీనంగానే ఉన్నా బీజేపీ చాలావరకు పుంజుకుంది,ఆ పార్టీ తరపున రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్,రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్ చుగ్ లాంటి హేమాహేమీలు ప్రచారం చేయడం బీజేపీ దుబ్బాక ఎం ఎల్ ఏ



రఘునందన్ రావు ఎన్నికలను దగ్గరుండి పర్యవేక్షించడం ఆ పార్టీ అభ్యర్థులకు విజయంపై ధీమాను పెంచుతున్నాయి.ఇక సందట్లో సడేమియా అన్నట్లు పోటీ చేస్తున్న స్వతంత్రులు కూడా కొన్ని చోట్ల ప్రధాన పార్టీల అభ్యర్థులకు గట్టి పోటీనే ఇస్తున్న వీరి వల్ల కొన్ని పార్టీల ఓట్లకు గండి పడే అవకాశం ఉండడంతో గెలుపు ఎవరిదో చివరివరకు చెప్పడం కష్టతరం అయ్యేందుకు ఈ స్వతంత్రులు దోహద పడే అవకాశం ఉందనుకుంటున్నారు జనం.ఏకపక్షంగా సాగుతుందనుకున్న ఈ ఎన్నికలు మంత్రికి,విపక్షాలకు,స్వతంత్రులకు మధ్య త్రిముఖ పోటీ ఉండేలా ఉందంటున్నారు ప్రజానీకం.

## గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మంత్రి కొప్పుల,ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల, ఏప్రిల్ 27 (ప్రజాపాలన ప్రతినిధి): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 35 వ డివిజన్ కార్పొరేటర్ తెరాస అభ్యర్థి సోమిశెట్టి ప్రవీణ్ కు మద్దతుగా తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఎన్నికల రోడ్డుషో ప్రచారంలో పాల్గొన్నారు. బుగ్గారం మండల జడ్పీటీసీ బాదినేని రాజేందర్ సీనియర్ నాయకుడు కార్యకర్తలు వారివెంట ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న మిత్రులు

గుమ్మడిదల, ఏప్రిల్ 27, ప్రజాపాలన ప్రతినిధి:తమ మిత్రుడు అనారోగ్యంతో చనిపోయిన విషయం తెలుసుకున్న మిత్రులందరూ కలిసి తమ మిత్రుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. వివరాలలోకి వెళితే గుమ్మడిదల మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన చిన్నపోచి కొమురేష్ అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయిన విషయం తెలుసుకున్న 2003-2004 సంవత్సరంలో గుమ్మడిదల మండల కేంద్రంలో పదవ తరగతి చదువుకున్న స్నేహితులందరూ కలిసి తన స్నేహితుని కుటుంబానికి రూ 21000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇస్తూ తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



## కొండగట్టు అంజన్నకు కోటొక్క మొక్కులు

### గ్రామాలో కోవిడ్ నివారణకు ప్రత్యేక పూజలు



గొల్లపల్లి, ఏప్రిల్ 27 (ప్రజాపాలన ప్రతినిధి):జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం లోని గ్రామ గ్రామాన కొండగట్టు ఆంజనేయ స్వామికి కోటొక్క మొక్కులు చిన్న జయంతి వేడుకల్ని దేవాలయాల్లో హనుమాన్ జయంతి ఉత్సవాలను నిరాడంబరంగా నిర్వహించారు. రకరకాల పూలమాలలతో సుందరంగా అలంకరించారు. పంచామృతాలతో, పండ్ల రసాలతో, పవిత్రమైన గోదావరి జలాలతో అభిషేకాలు చేశారు.?సహస్రనామార్చనలు చేసిన అనంతరం... వివిధ రకాల ప్రసాదాలను ఆంజనేయ స్వామికి నివేదించారు. కరోనా వ్యాప్తి అధికంగా ఉండడం వల్ల వేడుకలు నిరాడంబరంగా నిర్వహించారు. అనంతరం స్థానిక ఆలయఆచార్యుల గురుస్వాముల సమక్షంలో కోవిడ్-19 నిబంధనలు పాటిస్తూ హనుమాన్ దీక్షా భక్తులు గ్రామాల్లో జైశ్రీరాం జైహన్మాన్ భక్తి కీర్తనలను ఆలపించారు మాల విరమన చేసికొందరు స్వామి ముడుపులు చెల్లించి మరికొందరు కరోనా మహమ్మరి పీడ త్వరగా వెళ్లిపోవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిఇంటిలో తోచిన విధంగా స్వామి వారి నామ జపం భజన శ్రవణం కీర్తనలను ఆలపించి సేవల్లో తరించారు.



ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 28, ఏప్రిల్ 2021

# అందరూ యుద్ధం చేయాలి

కరోనా మహమ్మారిపై మరో సారి అందరూ సంఘటితంగా, కలిసికట్టుగా పోరాడి విజయం సాధించాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. 2020 జనవరి నుంచి దాదాపు 16 నెలలుగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కరోనాపై ఎడతెరిపిలోని పోరాటం సాగిస్తూనే వస్తోంది. లాక్‌డౌన్‌లు, కర్ఫ్యూ విధింపులు, విదేశీ ప్రయాణీకులపై ఆంక్షలు, దేశంలో వివిధ ప్రాంతాలను రెడ్ జోన్, ఆరెంజ్ జోన్, గ్రీన్ జోన్లుగా విభజించడం. ప్రజలను చైతన్య పరచడం వంటి అనేక చర్యలను తీసుకుంది. ప్రధానమంత్రి స్వయంగా అనేకసార్లు ప్రజల ముందుకు వచ్చి తగిన జాగ్రత్తలు చెప్పారు. 2020 మార్చి నెలలోనే పిపిఇ కిట్లు, వెంటిలేటర్లు, ఐసీయులు, టెస్టింగ్ సెంటర్ల కోసం రూ.15వేల కోట్ల మొత్తాన్ని విడుదల చేశారు. మే 12 నాటికి ప్రధానమంత్రి దేశానికి రూ.20 లక్షల కోట్ల మేరకు ఆత్మనిర్భర్ ప్యాకేజీ ప్రకటించారు. ఇది దేశ జీడీపీలో 10 శాతం. కార్మికులు, చిన్న, సూక్ష్మ మధ్యతరహా సంస్థలు, కుటీర పరిశ్రమలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రటించారు, ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన క్రింద రూ.1.70 లక్షల కోట్ల మేరకు సంక్షేమ సహాయక చర్యలను చేపట్టారు. దురదృష్టకరమైన విషయం ఏమిటంటే మన దేశంలో ఒక ప్రభుత్వం తీసుకున్న మంచి చర్యలను సానుకూల దృక్పథంతో ప్రశంసించి కలిసికట్టుగా ఎటువంటి సమస్యలనైనా ఎదుర్కొనే స్వభావం ప్రతిపక్షాలకు ఉండదు. ఇతర దేశాల్లో జాతీయ సమస్య ఏది వచ్చినా అధికార ప్రతిపక్షాలు రెండూ కలిసికట్టుగా దాన్ని పరిష్కరించేందుకు పూనుకుంటాయి. కాని మన దేశంలో ప్రతిపక్షాలు కేవలం లొసుగులు మాత్రమే ఎత్తి చూపడం, పత్రికా ప్రకటనలు చేయడం, సోషల్ మీడియాలో అవహేళన చేయడం వంటి వాటికే పరిమితమవుతున్నాయి. కరోనాను అరికట్టడంలో మోదీ ప్రభుత్వం ఏమీ చేయడం లేదని దుష్ప్రచారం చేస్తున్నాయి. బిజెపి పాలిత రాష్ట్రాలలో కరోనాను అడ్డుకోలేకపోతున్నారని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రులను విమర్శించే ప్రతిపక్షాలు తమ రాష్ట్రాల్లో తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకుని ప్రధానమంత్రిని విమర్శిస్తున్నాయి. ఇదెక్కడి చోద్యం? ఆక్సిజన్ సిలిండర్లు, ఇంజక్షన్లతో పాటు ఆఖరుకు పడకలు కూడా లేనందుకు మోదీ సర్కార్‌ను దుయ్యబడుతున్నాయి. విచిత్రమేమంటే విద్యుచ్ఛక్తి, వ్యవసాయం వంటి వాటిపై కేంద్రం ఏమైనా చట్టాలు చేస్తే విమర్శించే రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోగ్యం, వైద్య సౌకర్యాల విషయంలో మాత్రం కేంద్రం ఏమీ చేయలేదంటూ మాట్లాడడం ఆశ్చర్యకరం. నిజానికి ఆరోగ్యం, వైద్యం అనేది రాష్ట్రాలకు సంబంధించిన అంశం. రాజ్యాంగంలోని రాష్ట్రాల జాబితాలో ఉన్న 61 అంశాల్లో ఆరవ అంశం ప్రజా ఆరోగ్యం, పారిశుద్ధ్యం, ఆసుపత్రులు, వైద్య శాలలు. అయినప్పటికీ గత ఏడాది మార్చి నుంచి ఈ ఏడాది బడ్జెట్ వరకు మోదీ ప్రభుత్వం దేశంలో వైద్య, ఆరోగ్యసదుపాయాలకు కొన్ని వేల కోట్ల మేరకు నిధులు విడుదల చేసింది. గత బడ్జెట్‌లో స్వాస్థ్య బారత్ యోజన క్రింద వైద్య ఆరోగ్య రంగంకోసం ఆరేళ్లకు రూ. 64,180 కోట్ల మేరకు కేటాయించింది. గత ఏడాదిగా మోదీ ప్రభుత్వం తీసుకున్న చర్యల మూలంగా అనేక వైద్య సదుపాయాల విషయంలోనూ, కరోనా టెస్ట్ కిట్స్ విషయంలోనూ భారత్ స్వయం సమృద్ధి సాధించింది. మరి ప్రతిపక్షాలు, ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు ఏమి చేస్తున్నట్లు?కరోనా రెండో ప్రభంజనంపై మోదీ ప్రభుత్వం ఎవర్నీ నిందించదలుచుకోలేదు. పరిస్థితి తీవ్రతను గ్రహించిన వెంటనే మోదీ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు ప్రారంభించింది. ఇవాళ దేశవ్యాప్తంగా భారతీయ వైమానిక దళం ఆక్సిజన్ సిలిండర్లను సరఫరా చేస్తోంది. మెడికల్ ఆక్సిజన్ సరఫరా చేసేందుకు ఆక్సిన్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రారంబించింది. వందలాది కోచ్‌లను కొవిడ్ పేషంట్లకోసం ఐసోలేషన్ కోచ్ లుగా మార్చింది. వివిధ రాష్ట్రాల్లో నెలకొల్పిన ఆక్సిజన్ ప్లాంట్లు పూర్తి సామర్థ్యంతో పనిచేయాలని. పారిశ్రామిక సంస్థలు కూడా తమ ఆక్సిజన్‌ను ఆసుపత్రులకు సరఫరా చేయాలని ప్రధానమంత్రి స్వయంగా ఆదేశించారు. ఆక్సిజన్ సిలిండర్లు, వాక్సిన్లపై కస్టమ్స్ డ్యూటీని ఎత్తి వేసింది, వీటన్నిటితో పాటు దేశ వ్యాప్తంగా 18 ఏళ్ళు వయస్సు దాటిన వారందరికీ మరో నాలుగురోజుల్లో వాక్సిన్ అందించే బృహత్తర కార్యక్రమాన్ని మోదీ ప్రభుత్వం చేపట్టనుంది. కేంద్రం కోటా నుంచి రాష్ట్రాలకు వాక్సిన్ ఉచితంగా సరఫరా చేస్తామని ప్రకటించే సరికి రాష్ట్రాలు కూడా ప్రజలకు వాక్సిన్ ఉచితంగా ఇస్తామని ముందుకు వస్తున్నాయి. కొద్ది రోజుల క్రితం కోవిషీల్డ్ వాక్సిన్‌కు అవసరమయ్యే ముడిపదార్థాలపై నిషేధం విధించిన అమెరికా ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదేశాల మేరకు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ రంగంలోకి దిగేసరికి తన వైఖరి మార్చుకుంది, ఈ ముడిపదార్థాలతో పాటు కరోనాను ఎదుర్కొనేందుకు అవసరమైన పరికరాలనన్నీ భారత్కు తక్షణం సరఫరా చేస్తామని అమెరికా ప్రకటించింది. మోదీ అధికారంలోకి వచ్చినప్పటినుంచీ ఎటువంటి సమస్య వచ్చినా ఆయన నిర్ణాయక నాయకత్వం అందిస్తూ ప్రతి సంక్షోభాన్ని గట్టెక్కేలా చేస్తున్నారని తెలిసినప్పటికీ ప్రతిపక్షాలు అడుగడుగునా సమస్యలు సృష్టిస్తున్నాయి. అత్యంత క్లిష్టమైన ఈ సమయంలో కూడా ప్రజల్లో అసత్య ప్రచారం చేస్తూ, అపోహలు సృష్టించి భయకంపితులను చేస్తున్నాయి. బెంగాల్‌లో కరోనా వ్యాప్తికి ఎన్నికల ప్రచార సభలను తప్పుపట్టిన ప్రతిపక్ష నేతలు కరోనా విజృంభిస్తున్న సమయంలో ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు తమ ప్రదర్శనలు మానుకోవాలని ఒక్క రోజైనా ఎందుకు అభ్యర్థించలేదు?గత ఏడాది కరోనా ఉధృతమైనప్పుడు భారతీయ జనతా పార్టీకి చెందిన కోట్లాది కార్యకర్తలు రంగంలోకి దిగి 'సేవా హీ సంఘటన్' పేరుతో పెద్ద ఎత్తున సహాయ కార్యక్రమాలు చేపట్టారు. వలస కార్మికులకు ఆహార ధాన్యాలు, దుస్తులు సరఫరా చేశారు. మాస్కులు, ఔషధాలు సరఫరా చేశారు. ఈ సారి మళ్లీ బిజెపి తన సేవా అభియాన్‌ను ప్రారంభించింది. పార్టీ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా స్వయంగా పంచాయతీలనుంచి ఢిల్లీ వరకు పార్టీ కార్యకర్తలు, సర్పంచులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులు ఇతర ప్రజా ప్రతినిధులు కరోనా సమయంలో ప్రజలకు అండదండగా నిలవాలని ఆదేశించారు. అనేక చోట్ల ప్రజాప్రతినిధులు క్వారంటైన్ సెంటర్లను, వైద్య సదుపాయాలను అందించేందుకు పూనుకున్నారు. స్టేడియాలు, ఇతర భవనాల్లో తాత్కాలిక ఆసుపత్రులను ప్రారంభించారు. ధన్వంతరీ రథలను నడిపి ప్రజలకు అవసరమైన మందుల సరఫరా చేశారు.

వాక్సినేషన్ పట్ల ప్రజలకు చైతన్యం కలిగించి టీకా తీసుకునేలా చేశారు. వివిధ ప్రభుత్వ ఆసుపత్రులకు మంత్రులు, ఎంపిలు తిరిగి అక్కడ సదుపాయాలు మెరుగుపడేందుకు దోహదం చేశారు. ఎటువంటి సంక్షోభం వచ్చినా భారతీయ జనతా పార్టీ నిత్యం ప్రజల మధ్య ఉండి వారి కష్టనష్టాలను తెలుసుకునే పార్టీ. అదే సమయంలో బిజెపిని, మోదీ సర్కార్‌ను విమర్శించే పార్టీల నేతలు ప్రజలకు ఎప్పుడో దూరమయ్యారు. టీవీల ముందు మాట్లాడడం, పత్రికా ప్రకటనలు విడుదల చేయడం, ట్వీట్లు చేయడం, వాట్సాప్ ఫార్వర్డులు చేయడం మినహా వారు కష్టకాలంలో ప్రజలను ఆదుకొనేందుకు ఏనాడూ ప్రయత్నించలేదు. ఇవాళ దేశం యావత్తూ సంక్షోభంలో ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రప్రభుత్వంతో కలిసి ప్రజలకు సంఘటితంగా అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పడేందుకు కృషి చేయాలి. రాజకీయ పార్టీలు కూడా ఎన్జీవోల్లా తమ రాజకీయ విభేదాలను మరిచి కలిసికట్టుగా ప్రజల్లో సేవా కార్యక్రమాలను నిర్వహించాలి, దేశం యావత్తూ ఒక్కటైనప్పుడే ఎటువంటి సమస్యలనైనా అవలీలగా అధిగమించగలం.

# ఇది తెలంగాణ ప్రశ్నా స్ఫూర్తిపై నిషేధం!

తెలంగాణలో పనిచేస్తున్న పదహారు ప్రజా సంఘాలను తెలంగాణ పబ్లిక్ సెక్యూరిటీ ఆక్ట్ కింద నిషేధిస్తున్నట్టు జిఓఎంఎస్ నెం.73 ద్వారా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఉత్తర్వులు అప్రజాస్వామికమూ, రాజ్యాంగ వ్యతిరేకమూ, తెలంగాణ స్ఫూర్తికి వ్యతిరేకమూ మాత్రమే కాక, ఈ జీవో రచనలో, విడుదలలో లెక్కలేనన్ని అసంగతాలున్నాయి. మొట్టమొదట మార్చ్ 30న జారీ అయినట్టు, ఆ రోజునుంచే అమలులోకి వచ్చేటట్టు ప్రకటించిన ఈ జీవో పత్రికలకు, ప్రచారసాధనాలకు, ఇరవై నాలుగు రోజుల తర్వాత, ఏప్రిల్ 23 సాయంత్రం అందింది. ఏ జీవో అయినా వెలువడిన వెంటనే ప్రజాక్షేత్రంలోకి బహిరంగంగా రావాలి గాని మూడు వారాల తాత్సారం జరిగిందంటే ఏవో ఉద్దేశాలున్నాయనుకోవాలి. చట్ట ప్రకారం ఇలాంటి జీవోను నిషేధిత సంఘాల ఆఫీసుల్లో గాని, ఇతరంగా గాని ఆ సంఘాల బాధ్యులకు అందజేయాలని, బాధ్యులు లేకపోతే, అక్కడ గోడకైనా అంటించాలని, కనీసం ఒక పత్రికలో వ్యాపార ప్రకటనగా అచ్చువేయాలని చట్టం నిర్దేశిస్తుంది. కాని చట్టం చెప్పిన పనులలో ఈ ఒక్కటీ ప్రభుత్వం చేయలేదు. ఈ వర్తమాన గందరగోళాన్ని పరిశీలించే ముందు అసలు ఈ చట్టం పుట్టిన గందరగోళాన్ని చూడాలి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్?లో సాయుధ పార్టీపైన, దాని అనుబంధ సంఘాలనే ఆరోపణతో ప్రజా సంఘాలపైన నిషేధం విధించాలనే ఆలోచన రాజీవ్ గాంధీ మొదటి వర్ధంతి రోజున మొదలయింది. ఆ రోజున ఏదో ఒక సంచలనాత్మక ప్రకటన చేయాలని అనుకున్న ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దనరెడ్డి ఆ సాయంత్రం బహిరంగ సభలో హఠాత్తుగా సిపిఐఎంఎల్ పీపుల్స్‌వార్ పైన, దాని 'అనుబంధ సంఘాలైన' ఆరు సంస్థలపైనా కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో 1908 క్రిమినల్ అమెండ్మెంట్ ఆక్ట్ కింద, తెలంగాణ ప్రాంతంలో ఫసలీ 1348 ప్రజారక్షణ చట్టం కింద నిషేధం విధిస్తున్నామని ప్రకటించాడు. ఆ వార్త విశాఖపట్నం నుంచి హైదరాబాద్ చేరేసరికే అప్పటి పౌరహక్కుల సంఘం అధ్యక్షులు, సుప్రసిద్ధ న్యాయవాది, కె జి కన్నబిరాన్ అసలు ఆ రెండు చట్టాలూ ఉనికిలోనే లేవని, వాటిని సుప్రీం కోర్టు ఎప్పుడో కొట్టేసిందని, అందువల్ల ఆ నిషేధం చెల్లదని వెల్లడించారు. అప్పుడిక నాలిక కరుచుకుని మల్లగుల్లాలు పడిన ప్రభుత్వం హడావుడిగా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సెక్యూరిటీ ఆర్డినెన్స్ తీసుకువచ్చి, దాన్ని తర్వాత చట్టం చేసే ప్రయత్నాలు ప్రారంభించింది. అలా 1992 మే 21న ప్రకటించిన నిషేధం నెల తర్వాత జూన్ నాలుగో వారానికి గాని అమలులోకి రాలేదు. ముప్పై ఏళ్లుగా అమలులో ఉన్న ఈ నిషేధాన్ని చట్టం నిర్దేశించిన ప్రకారం ఏడాదికొకసారి పునరుద్ధరిస్తున్నారు. నిషేధం ఉండగానే వందలమంది పత్రికా విలేఖరులు ఆ నిషిద్ధ పార్టీ నాయకులను కలిసి సుదీర్ఘమైన ఇంటర్వ్యూలు చేసి ప్రచురించారు, ప్రసారం చేశారు. 2004లో ప్రభుత్వానికి విప్లవ పార్టీలకు జరిగిన చర్చల సన్నాహాలన్నీ నిషేధం ఉండగానే జరిగాయి. కాకపోతే నిషిద్ధ, సాయుధ పార్టీతో ఈ సంప్రదింపులకు అవకాశం ఇస్తూనే, ప్రజా సంఘాల కార్యక్రమాలు ఏవీ జరగడానికి వీలులేని స్థితి కల్పించారు. అంటే ప్రభుత్వ ఉద్దేశం రాడికల్ విద్యార్థి సంఘం, రాడికల్ యువజన సంఘం, రైతుకూలీ సంఘం, సింగరేణి కార్మిక సమాఖ్య, ఆల్ ఇండియా రెవల్యూషనరీ స్టూడెంట్స్ ఫెడరేషన్, విప్లవ కార్మిక సమాఖ్య వంటి ప్రజల్లో పనిచేస్తున్న, ఆయా సమూహాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ప్రయత్నాలను అడ్డుకోవడమేనన్నమాట. ఇప్పుడు ఆ పాత జాబితాకు తోడు పదహారు సంస్థలను నిషేధిస్తున్నామని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు కనీసం అరడజను కారణాల వల్ల అప్రజాస్వామికమైనవి, రాజ్యాంగ వ్యతిరేకమైనవి, అధికార పార్టీ స్వవచోవ్యాఘాతానికి చిహ్నమైనవి, తెలంగాణ సమాజపు ప్రజాస్వామిక చర్చా సంప్రదాయాన్ని, వారసత్వాన్ని భూస్థాపితం చేస్తున్నవి.జీవో విడుదలైన, బాధ్యులకు అందిన నాటి నుంచి రెండు వారాల లోపు వారు తమ అభ్యంతరాలను ప్రభుత్వానికి లిఖితపూర్వకంగా సమర్పించాలని చట్టం నిర్దేశిస్తుంది. మరి జీవోను బైట పెట్టడానికే మూడు వారాలపైన చేసిన ఆలస్యానికి బాధ్యత ఎవరిది? చట్ట నిబంధనను తుంగలో తొక్కడానికి ఉద్దేశపూర్వక ప్రయత్నం జరిగిందా? అసలు సంఘాలు పెట్టుకునే హక్కు, సమావేశాలు జరుపుకునే హక్కు, భావ ప్రకటనా స్వేచ్ఛలు మానవ సహజమైనవి. వాటిని కొల్లగొట్టడానికి రాజ్యానికి హక్కులేదని రాజ్యాంగ అధికరణం 19 హామీ ఇచ్చింది. ఈ వాక్సభాస్వాతంత్ర్యాల అధికరణం ఒక సంఘాన్ని మొత్తంగా నిషేధించే అధికారాన్ని ప్రభుత్వానికి ఇవ్వలేదు. కొన్ని ప్రత్యేక పరిస్థితులలో వాక్సభాస్వాతంత్ర్యాల మీద 'సకారణమైన పరిమితులు' విధించవచ్చునని మాత్రమే రాజ్యాంగం చెప్పింది. పబ్లిక్ సెక్యూరిటీ ఆక్ట్ వంటి చట్టాలు సంఘాల నిషేధానికి అవకాశం ఇస్తున్నప్పటికీ, ఈ దేశంలో రాజ్యాంగానికీ, ఒక ప్రత్యేక చట్టానికీ పోటీ వస్తే రాజ్యాంగానిదే పైచేయి అవుతుంది. ఇప్పుడు నిషిద్ధ సంస్థల జాబితాలో చేర్చిన సంఘాల చరిత్రను, వాటి కార్యకలాపాలను చూస్తే మరిన్ని అసంగతాలు బైటపడతాయి. ఈ పదహారు సంఘాలలో నాలుగు విద్యార్థి సంఘాలు. ఒక అసంఘటిత కార్మిక సంఘం, రెండు తెలంగాణ ఉద్యమ సంస్థలు. ఒక రైతాంగ సంస్థ. ఒక మహిళా సంస్థ. ఒక కళా సంస్థ. ఒక ఆదివాసీ సంస్థ. రెండు చట్టబద్ధ పౌరహక్కుల కోసం పోరాడే సంస్థలు. రాజ్యహింసలో మరణించిన తమ బంధుమిత్రులను తలచుకోవడానికి కుటుంబాలు ఏర్పాటు చేసుకున్న సంస్థ ఒకటి. హిందూ ఫాసిజం వ్యతిరేక ప్రచారం చేసే సంస్థ ఒకటి. వీటితో పాటు గతంలో ప్రభుత్వం చేత ఇదే చట్టం కింద నిషేధానికి గురై, చట్టబద్ధంగానే నిషేధం కొట్టివేయబడిన విప్లవ రచయితల సంఘం. ఈ సంఘాలను నిషేధించడానికి జీవో చెప్పిన కారణాలు ఐదు: వీరు పట్టణ గెరిల్లా ఎత్తుగడలు చేపడుతున్నారట. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల చర్యలను ఎత్తిచూపుతూ రెచ్చగొట్టే ప్రకటనలతో ప్రజలను తమ సంఘాల పరిధిలోకి ఆకర్షిస్తున్నారట. మావోయిస్టుల నిర్దేశంపై బీడు భూముల ఆక్రమణ, రాజ్యనిర్బంధంపై నిరసన కార్యక్రమాలు, వరవరరావు, జిఎన్ సాయిబాబా, రోనా విల్సన్ తదితరుల విడుదల కోసం కార్యక్రమాలు, యుఎపిఎ, వ్యవసాయ చట్టాలు, సిఎఎ - ఎన్ఆర్?సిలకు వ్యతిరేకంగా కార్యక్రమాలు చేపడుతున్నారట. ఈ సంఘాల కార్యకర్తలు కొందరు మావోయిస్టు పార్టీ అజ్ఞాత కార్యకర్తలుగా మారారట. ఈ పదహారు సంఘాలూ సిపిఐ మావోయిస్టు ఆదేశాల మేరకే ఏర్పడి పని చేస్తున్నాయట.ఈ ఐదు కారణాల్లో ఒక్కటి కూడా తర్కానికీ, వాస్తవ పరిశీలనకూ నిలబడదు. పట్టణ గెరిల్లా ఎత్తుగడలు అనే మాట వెనుక అంతర్జాతీయ స్థాయిల్లో ముఖ్యంగా లాటిన్ అమెరికన్ చరిత్రలో విస్తారమైన అనుభవాలున్నాయి. ఈ పదహారు సంఘాల్లో ఏ ఒక్కటైనా అటువంటి చర్యలు ఒక్కటైనా చేసిన ఉదాహరణ లేదు. అన్ని సంఘాలూ బహిరంగ ప్రజా జీవనంలో రాజ్యాంగం హామీ ఇచ్చిన వాక్సభాస్వాతంత్ర్యాలను వినియోగించుకుంటూ పనిచేస్తున్నవే. ఇంతకూ తానే మావోయిస్టు ఎజెండా అమలు చేస్తున్నానన్న ముఖ్యమంత్రి ఇప్పుడు ఆ పనిని నిషేధార్హం అంటున్నారు. ఆ పని చేస్తున్నారని ఆధారమేమీ లేని సంఘాలను నిషేధించారు. తెలంగాణ ఉద్యమ కాలంలో పౌరహక్కుల సంఘం ఏర్పాటు చేసిన సభలో వక్తగా వచ్చిన కె చంద్రశేఖర రావు, తానే పౌరహక్కుల సంఘానికి అధ్యక్షుడిగా ఉంటానన్నారు. 2005లో విరసంను నిషేధించినప్పుడు, ఆ నిషేధానికి వ్యతిరేకంగా తాను ఉద్యమిస్తానని కెసిఆర్ అన్నారు. నిషేధం వల్ల జైలులో ఉన్న విరసం నాయకులు వరవరరావును కలవడానికి ప్రోటోకాల్‌ను, అభ్యంతరాలను పక్కనపెట్టి చంచల్ గూడ జైలుకు వెళ్లి కలిశారు. ఇప్పుడు నిషేధానికి గురైన పదహారు సంఘాలలో కనీసం పద్నాలుగు సంఘాలు తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలంగా పాల్గొన్నాయి. ఇవాళ తెలంగాణ ప్రభుత్వంలో ఉన్నవారు చాలామంది ఈ సంఘాల వేదికల మీద మాట్లాడారు, ఈ సంఘాల నాయకులను తమ వేదికల మీదికి పిలిచారు. ఇవాళ నిషేధానికి గురైన ప్రజా కళా మండలి పాటలు లేకుండా తెలంగాణ ఉద్యమం ఒక్కరోజు కూడా నడవలేదు. ఇది ఆ సంఘాల, సంస్థల సమస్య మాత్రమే కాదు. వాళ్లు న్యాయపోరాటం చేసి గెలుస్తారా లేదా అనేది కూడ సమస్య కాదు. ఇది మన సమస్య. తెలంగాణ సమాజ సమస్య. తెలంగాణలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం అమలవుతున్నాయా లేదా అనే సమస్య. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ చారిత్రక స్ఫూర్తిని ఎట్లా పాతిపెడుతున్నదనే సమస్య. అన్యాయాన్ని ఎదిరించినవాడు నాకు ఆరాధ్యుడు అన్న కాళోజీ స్ఫూర్తి అలా ఉంచి, అన్యాయం జరుగుతున్నదని అనడానికి కూడ వీలు లేదని గొంతు నొక్కే దుర్మార్గం సాగుతున్నప్పుడు, తెలంగాణ ప్రశ్నా స్ఫూర్తిని, ధిక్కార వారసత్వాన్ని ఎత్తిపడతామా లేదా అనేది ప్రశ్న.

# శ్రామికుల ఆరోగ్యం, భద్రత యాజమాన్యాల బాధ్యతే..!

**(నేడు 'ప్రపంచ విధి నిర్వహణలో భద్రత మరియు ఆరోగ్య దినం' మరియు 'అంతర్జాతీయ కార్మికుల స్మారక దినం' సందర్భంగా)**

ఐరాసకు చెందిన 'ప్రపంచ కార్మిక సంస్థ' సౌజన్యంతో ప్రతి ఏటా 28 ఏప్రిల్ రోజున 'ప్రపంచ విధి నిర్వహణలో భద్రత మరియు ఆరోగ్య దినం' మరియు 'అంతర్జాతీయ కార్మికుల స్మారక దినం' జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ రోజున కార్య క్షేత్ర సమస్యలు, అనారోగ్య కారకాలు, ఎదురయ్యే ప్రమాదాలు మరియు నివారణ మార్గాలు, ప్రాణ రక్షణలు, ఆత్మ రక్షణ చర్యలు, గాయాలకు సత్వర చికిత్సలు, విధుల్లో ప్రాణాలర్పించిన శ్రామికుల స్మారకార్థ కార్యక్రమాలు లాంటి పలు అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగేలా కార్యక్రమాలు చేపడతారు. 2003 నుంచి ఇలాంటి అత్యవసర కార్యక్రమాలను 'ప్రపంచ కార్మిక సంస్థ (వరల్డ్ లేబర్ ఆర్గనైజేషన్, ఐయల్ఓ)' ప్రతి ఏటా చేపడుతున్నది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి రోజు 6,300 మంది శ్రామికులు విధులు నిర్వహిస్తూ ప్రమాదంలో లేదా వ్యాధులతో మరణిస్తుండగా, ఏడాదికి 2.3 మిలియన్ల ప్రాణాలొదులుతున్నారు. ఏడాదికి దాదాపు 317 మిలియన్ల ప్రమాదాలు నమోదు అవుతున్నాయి. క్షేత్ర సంబంధ ప్రమాదాలు, వ్యాధులను తగ్గించే సదుద్దేశంతో పలు దేశాలు అవసర చర్యలు చేపట్టాలని 2017లో ప్రపంచ కార్మిక సంస్థ విజ్ఞప్తి చేసింది. 2030 నాటికి ప్రపంచ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-17 సఫలం కావడానికి పేదరిక నిర్మూలన, భూగ్రహాన్ని కాపాడుకోవడం, ఆర్థిక ప్రగతి సాధనలకు చర్యలు చేపట్టాలి. 28 ఏప్రిల్ రోజున 'అంతర్జాతీయ కార్మికుల స్మారక దినం' కూడా జరుపుకోవడం పరిపాటిగా వస్తున్నది. 01 మే కార్మిక దినం జరుపుకోవడానికి కూడా ఏర్పాట్లు జరుగుతున్న సందర్భమిది. కోవిడ్ మహమ్మారి ప్రభంజనానికి ప్రభుత్వాలు, ఉద్యోగులు, శ్రామికులు మరియు సాధారణ ప్రజానీకం అనేక సవాళ్ళను ఎదుర్కోవడంతో పాటు కార్యక్షేత్రంలో అసాధారణ పరిస్థితులను అనుభవిస్తున్నారు. వైరస్ సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉద్యోగ శ్రామిక వర్గాల ఆరోగ్య పరిరక్షణ మరియు భద్రతలకు సంబంధించిన పలు సమగ్ర చర్యలు తీసుకోవలసిన కనీస బాధ్యత యాజమాన్యాల మీద ఉంది. కార్య క్షేత్రంలో పని చేస్తున్న సిబ్బంది సంపూర్ణ ఆరోగ్య మరియు భద్రతలకు సంబంధించిన చర్యలు తీసుకోవడానికి 'నేషనల్ అక్యుపేషనల్ సేఫ్టీ మరియు హెల్త్ సిస్టమ్'ను ఏర్పాటు చేసి కార్మిక, శ్రామిక, భద్రత మరియు ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన పలు మార్గనిర్దేశకాలు విడుదల చేస్తూ, పటిష్టంగా అమలు అయ్యేలా చూడాల్సిన కర్తవ్యం ప్రభుత్వ మరియు యాజమాన్యాల మీద ఉన్నది. ఉద్యోగ శ్రామిక వర్గాలు అంకితభావంతో పని చేస్తేనే దేశ ఆర్థిక ప్రగతి రథం సక్రమంగా సాగుతుంది. ఇప్పటికే కరోనా రెండవ వేవ్ ప్రళయానికి రోజుకు దాదాపు 3.5 లక్షల కేసులు మరియు వేలల్లో మరణాలు నమోదు అవుతున్నాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో అత్యవసర సేవలు, పారిశ్రామిక ప్రగతి కొనసాగేలా చూడాలి. కరోనా అకాలంలో ఆరోగ్య పరిరక్షణ యజ్ఞంలో ప్రాణాలొడ్డి అమూల్య సేవలు అందిస్తున్న ఫ్రంట్ లైన్ వారియర్లను కాపాడుకోవలసిన కనీస బాధ్యత ప్రభుత్వాలు మరియు మనందరి మీద ఉందని మరువరాదు.మన అపార మానవ సంపదను కోవిడ్-19 నుంచి కాపాడుకుంటూ, ఆర్థిక పురోగమనాన్ని కొనసాగించాలి. ముఖ్యంగా ఉద్యోగ, శ్రామిక, కార్షక, కార్మిక వర్గాల మానసిక స్థైర్యాన్ని కాపాడాల్సి ఉంది. ప్రమాదాలను పసిగడుతూ, సంక్షోభాలను సమర్థవంతంగా ఎదుర్కొనే శిక్షణలు తీసుకుంటూ, ఆరోగ్య భద్రతలను కాపాడే వ్యవస్థలను ప్రతి సంస్థ/ కార్యాలయం/పరిశ్రమ/వ్యాపార/ వర్తక వర్గాలు వెంటనే నెలకొల్పాలి. క్షేత్ర స్థాయిలో జరిగే ప్రమాదాలను నివారించడం, వృత్తి సంబంధ వ్యాధులను అరికట్టడం, గాయపడిన వారికి సత్వర చికిత్సలు అందించడం, భవిష్యత్తు భద్రతా చర్యలను చేపట్టడం గూర్చిన అవగాహన చేపట్టాలి. 28 ఏప్రిల్ రోజున విధుల్లో ప్రాణాలర్పించిన శ్రామిక సోదరులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించే వేదికగా 'ప్రపంచ కార్యక్షేత్రంలో భద్రత మరియు ఆరోగ్య దినం-2021' ఉపయోగపడేలా కార్యక్రమాలను రూపొందించాలి. ఆధునిక శాస్త్రసాంకేతిక విప్లవం వల్ల ఉత్పన్నమైన నానో టెక్నాలజీ, బయోటెక్నాలజీ లాంటి ప్రక్రియలు క్షేత్రస్థాయిలో పలు ప్రమాదాలకు దారితీస్తున్నాయి. సిబ్బందిలో పెరిగిన పని భారం, ఉద్యోగాల్లో కోతతో పని ఒత్తిడి, పని క్షేత్రంలో శుచి శుభ్రత కొరవడడం లాంటి కారణాలతో ఆరోగ్యం గాల్లో దీపం అవుతున్నది. ఉద్యోగాలు మరియు ఉపాధులు కోల్పోవడం/వేతనాల్లో కోతల వల్ల స్వయం ఉపాధులు/ అవుట్ సోర్సింగ్/తాత్కాలిక కాంట్రాక్టులు పుట్టుకు రావడంతో క్షేత్రస్థాయి అనారోగ్యాలు/ అభద్రతలు పెరిగాయి. రసాయన పరిశ్రమల్లో విధులు నిర్వహించే సిబ్బంది ఆరోగ్యం అతి ప్రమాదకరం అవుతున్నది. శ్రామికులే ప్రగతిరథ కందెనలు. శ్రామిక శక్తితోనే బహుముఖీన అభివృద్ధి సాధ్యపడుతుంది. విధి నిర్వహణలో ప్రమాదాలు మరియు అకాల మరణాలు నివారించదగినవే. ప్రభుత్వాలు, స్వచ్ఛంధ సంస్థలు, పరిశ్రమల యాజమాన్యాలు, కార్మిక సంఘాలు, సభ్య సమాజం చేయి చేయి కలిపి ఆరోగ్య భారతాన్ని మరియు సంపూర్ణ భద్రత వలయాలనును నిర్మిద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
కరీంనగర్ - 9949700037




## 135వ మే డే ను
## జయప్రదం చెయయండి.ఇఫ్టూ నెత పి.సతీష్

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 27, ప్రజాపాలన ప్రతినిధి:135 వ మేడె ను జయప్రదంకై సోమవారం కొత్తగూడెంలోని కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావెశం యం.చంద్రశేఖర్ అద్యక్షతన జరిగింది .ఈసమావెశం లో ఇఫ్టూ ఏరియ అద్యక్షులు పి.సతీష్ మాట్లాడుతూ ప్రపంచ కార్మిక వర్గం మేడె ను జయప్రదం చెయాలని.మ్షె డి ప్రభుత్వ నిరంకుశ విదానలకు.కార్మిక వర్గా దొపిడి విదానలకు వ్యతిరెఖంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కెంద్ర ప్రభుత్వం ప్రభుత్వ సంస్తలను తెగనమ్మి దెశం దివాల దిశె విదంగా వ్యవహరిస్తు మ్షెడి పరిపాలన మొత్తం కార్పొరెట్ల కు ఉడిగం చెన్స్తంనాడని అనారు.అందుకె దెశం లో కార్మిక వర్గం.రైతులు.ప్రజలు మ్షెడి విదానాలను నిరసనగా బలమైన ఉద్యమాలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు.మే డె ను జిల్లా వ్యప్తంగా కరొణ నిభందనలు పాటిస్తు జయప్రదం చెయాలని .కరొణ పెరుగుతున్న తరుణం లోప్రజలు.కార్మికులు తగ్గిన జాగ్రతలు పాటించాలని.కరొణ ను నియంత్రిచటం లో కెంద్ర రాష్ట ప్రభుత్వాలు విపలం అయినాయని అనారు.అలాగె తెలంగాణ లో ప్రశినించె గొంతులను ప్రజాసంఘాల నిషేదం ను వెంటనె ఉపసంహా రించుకొవాలని రాష్ట ప్రభుత్వాని డిమాండ్ చెశారు. ఈ నమావెశం లో చంద్రశేఖర్ .క్రిష్ట.విజయ్ .చంద్రయ్య.నర్సింహా.చంద్రకళ.పోషాలు తదితరలు పాల్గొనారు.

## ప్రతి ఒక్కరు కరోనా జాగ్రత్త లు
## పాటించాలి:డాక్టర్ రామనాధం




మధిర, ఏప్రిల్ 27, ప్రజాపాలన ప్రతినిధి: ఆజాద్ రోడ్డు లొ సామాజిక సేవకులు లంకా కొండయ్య ఏర్పాటు చేసిన కార్యక్రమం లో సీనియర్ వైద్యులు డాక్టర్ రామనాధ%శీ% గారు పాల్గొని కరోనా విలయ తాండవం చేస్తున్న తరుణంలో ప్రజలు అందరూ కరోనా రూల్స్ పాటించాలని పత్రికాముఖం గా తెలియపరుస్తూ కోవిడ్ 9 కరోనా స్ట్రెయిన్ -2వైరస్ యెక్క ప్రభావం గురించి పలు విషయాలు మానవాళికి తెలియ పరిచినారు.ప్రస్తుతం ప్రజలు చాలా మంది కరోనా భారిన పడుతూ నానా ఇబ్బందులు పడుతున్నారు. కనుక ప్రతి ఒక్కరు బౌతిక దూరం పాటించాలని ప్రతిఒక్కరు మాస్క్ ధరించాలని... లిచేతులు శుభ్రం ఆరోగ్యాని కి భద్రంలి అని తెలియజేస్తూ సాధ్యమైనంత వరకు ఇంటిపట్టునఉండటం అందరికి మంచిది అని ప్రభుత్వాలు కూడా కొన్నాళ్లు లాక్ డౌన్ ఏర్పాటు చేయాలని పేద ప్రజలను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని,ఆక్సిజన్ సిలెండర్స్ సరిపడా స్టాక్ ఏర్పాటు చేయాలనీ, క్వారంటైన్ సెంటర్ లు పెంచాలని మధిరలో వాక్సిన్ సపరేట్ సెంటర్ టీవీఎం స్కూల్ నందు ఏర్పాటు చేయాలనీ వయో వృద్దులు ఇబ్బందులు పడకుండా చూడాలని ఆరోగ్య సిబ్బంది ఎక్కువ మందిని నియమించాలని, మందులు సరిపడా ప్రజలకు అందుబాటు లోఉంచాలి అని పలు విషయాలు పత్రిక ముఖంగా తెలియపరిచినారు. కార్యక్రమం లొ టీడీపి నాయకులు మల్నిడు జగన్మోహన్ వీరమాచినేని శ్రీనివాస్ రావు జమ్ములు కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో త్రాగునీరుకి
## ఇబ్బందులు మధిర మున్సిపాలిటీ ప్రజలు

మధిర ప్రజా పాలన ప్రతినిధి 27వ తేదీవారం రోజులుగా రాయపట్నం గ్రామానికి త్రాగు నీరు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు మధిర మున్సిపాలిటీ ప్రజలుమూడు రోజులుగా మధిర పట్టణంలో త్రాగునీరు రాక ఇబ్బందులు పడుతున్న ప్రజలుమధిర పట్టణంలో, మండలంలో త్రాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవి కాలం ప్రారంభం కావడంతో మండలంలోని రాయపట్నం గ్రామంలో వారంరోజులుగా త్రాగు నీరు లేక ఇబ్బందులు పడుతున్నట్లు ఆ గ్రామ ప్రజలు పేర్కొన్నారు. మధిర పట్టణంలో గత మూడు రోజులుగా త్రాగునీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి తాగునీరు సరఫరా కి చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

## జిన్నారం లో టిఆర్ఎస్ అవిర్బవ దినోత్సవ వేడుకలు



జిన్నారం, ఏప్రిల్ 27, ప్రజాపాలన ప్రతినిధి:జిన్నారం మండల కేంద్రంలో తెరాస ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు పార్టీ మండల అధ్యక్షుడు నాయికోటి రాజేష్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ 2001లో పార్టీ స్థాపించిన సమయంలో ఆ పార్టీ మూన్నాళ్ళ ముచ్చటే అంటూ చాలా మంది చాలా రకాలుగా హేళన చేస్తూ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ పార్టీని ముందుండి నడిపించిన వ్యక్తి ప్రత్యేక రాష్ట్రం కావాలనే ఉద్దేశంతో సత్యాగ్రాహం చేసి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఆమరణ నిరాహారదీక్ష చేపట్టిన వ్యక్తి కేసీఆర్ అని,అలాగే ప్రత్యేక రాష్ట్రం సాధించిన ఘనత కేసీఆర్ దక్కిందని కొనియాడారు,ప్రత్యేక రాష్ట్రం సాధించిన తర్వాత ఈ 7 సంవత్సరాల్లో ఎంతో అభివృద్ధి చెందిందని,రాబోవు రోజుల్లో మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు, అదేవిధంగా కరోనా దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరు సామాజిక దూరం పట్టిస్తూ, మస్కులు ధరించి, కరోనాను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో అందూరు సర్పంచ్ ఖాదీర్, జిన్నారం ఉప సర్పంచ్ సంజీవ, సింహ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, క్రిష్ణ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, శ్రీధర్ గౌడ్, బ్రాహేందర్ గౌడ్, లింగం, రాఘవేంద్ర రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, యదయ్య, బీంరావు, నర్సింగ్ రావు, నిఖిల్ గౌడ్, ప్రవీణ్, యాదయ్య, విఠల్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

బాలపూర్:(ప్రతినిధి) ప్రజా పాలన : కార్పొరేషన్ పదవ డివిజన్ కార్పొరేటర్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఏ శుభ క్షణంలో మొదలైందో...... తొలి అడుగు ఎక్కడ పడిందో.... సంకల్ప బలం ఎంత బాగుందో..... తెలంగాణ రాష్ట్ర సమితి 20 ఏళ్ల ప్రస్తావన విజయవంతంగా పూర్తిచేసుకుని 21 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుతున్నామన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 10వ డివిజన్ కార్పొరేటర్ బొద్ర మోనీ రోహిణి రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కుర్మలగూడ (10వ డివిజన్లు) లో టిఆర్ఎస్ జండా ఎగరవేసి, 21 ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...... 2001 ఏప్రిల్ 27న మొదలైన టిఆర్ఎస్ నేటికీ 21వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిరు పేదలకు పండ్లు పంచి పెట్టారు. లక్ష్యమెంత సమున్నతమైన..... సంకల్ప దీక్ష దారి దీపమవుతుంది. శిఖరమెంత ఎత్తున్నా.... అడుగే పైకి చేర్చే నడకవుతుందిని స్థానిక కార్పొరేటర్ అన్నారు. మన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నబితా ఇంద్రారెడ్డి ప్రజల గురించి ఆలోచనతో ముందుకు సాగే ఒక యుద్ధనౌక ల పనిచేస్తూ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను యువకులను నేతలు ఆమె పిలుపు ఆదేశం మేరకు ఎల్లవేళలా ఉంటారని హామీ ఇచ్చారు. అదేవిధంగా కరోనా మహమ్మారి వైరస్ దరిదాపులకు రాకుండా, అందరూ జాగ్రత్తగా మాస్కులు, భౌతిక దూరం, పాటించి కరోనాను తరిమి కొడదామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో టీ. మల్లారెడ్డి, కే. భాస్కర్ రెడ్డి, బి గణేష్



ముదిరాజ్,కే.సంతుగౌడ్, కే.మైపాల్ రెడ్డి,బి. మధు, ఏ. రాజు గౌడ్, బి. ఆంజనేయులు, పి నరసింహ్మ, హెచ్. ప్రేమ్ కుమార్, ఎం నార్సింగ్, కే అశోక్ గౌడ్, శ్రీనివాస్ ,బి. నరేష్ కాలనీ వానులతో తదితరులు పాల్గొన్నారు.

## పరోపాకారం మహా ధ్యేయం:వాసిరెడ్డి రామనాదం






మధిర ఏప్రిల్ 27, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మున్సిపాలిటీ పరిధిలో రోజు ఉదయం 8 గంటలకు మధిర పట్టణంలో ఆజాద్ రోడ్డు నందు ప్రముఖ సామజిక సేవా కార్య కర్త లంకా కొండయ్య నివాస ప్రాంగణంలొ ఏర్పాటు చేసిన వికలాంగుల వితంతు సేవలో భాగంగా స్థానిక మధిర రామనాధ%శీ% ఏరియా లో నివాసం ఉంటున్న రైతు బిడ్డ మోటార్ మెకానిక్ శ్రీ జమ్ములు కోటేశ్వరావుగారి కుమారుడు జమ్ముల సాధ్వి చౌదరి జన్మదిన సందర్బంగా లంకా కొండయ్య సూచించిన నిరుపేద విక లాంగుల కుటుంబం నిదనాపురం నివాసి మరియు అంబారుపేట చెరువులో మునిగి చనిపోయిన పెయింటర్ కుటుంబంనకు ఒక నెలకు సరిపడా కిరాణా సరుకులు బియ్యం రామనాధం చేతులు మీదుగా అందించారు. ఈ సందర్బంగా రామనాధం మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో ఇలాంటి దాత్రత్వ కార్యక్రమం చేపట్టటం అభినందనియ%శీ% అని తెలిపినారు. అదే విధంగా ఆశ భాధితుల పునరావాస సేవా సహాయ కేంద్రం ఏర్పాటు చేసి ఇలాంటి అభాగ్యులను ఆదుకోవటం అభినందనియం అని జమ్మల కోటేశ్వరావు, కొండయ్యలను అభినందించారు. ఈ కార్యక్రమంలొ వీరమాచినేని శ్రీనివాసరావు రాష్ట్ర టీడీపి నాయకులు మల్నిడు జగన్మోహనరావు జమ్ముల కోటేశ్వరరావు,లంకా సేవా ఫౌండేషన్ వాలంటీర్లు కరుణా లియోనా,శ్యామ్, రెమల్లి కోటేశ్వరావు, ఆదివ మాలం వెంకటేష్,కిరణ్,అంజి,గోపి, సాయి పాల్గొన్నారు.

## ఆదివాసీ గిరిజనుల జోలికి వస్తే సహించేది లేదు



భద్రాద్రికొత్తగూడెం, ఏప్రిల్ 27, ప్రజాపాలన ప్రతినిధి:కొత్తగూడెం గ్రామకంతం భూమిలో గుడిసెలు వేసిన ఆదివాసీ గిరిజనుల జోలికి వస్తే సహించేది లేదు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జాటోత్ కృష్ణ సుజాతనగర్ మండలం పాత అంజనాపురం గ్రామంలో 250 మంది ఆదివాసీ గిరిజనులు మంగళవారం పాత అంజనాపురం గ్రామంలో ఆక్రమణకు గురైన గ్రామకంతం భూమి లో గుడిసెలు వేసారు విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు పోలీస్ అధికారులు ప్రదేశానికి చేరుకోగా గిరిజనులు వారిని నిలదీయడంతో వెంటనే అట్టి భూమిని 28. 4. 2021 న సమగ్రంగా సర్వే జరిపి ప్రభుత్వ భూమిగా గుర్తిస్తామని అర్హులైన పేదలకు పంచుతామని హామీ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జాటోత్ కృష్ణ సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్ పాల్గొని మాట్లాడు 1/ 70 లో ఉన్న ఈ ప్రాంతంలో ప్రభుత్వ భూములు గ్రామ కంతం భూములు ఆదివాసి గిరిజనులకు చెందాల్సింది పోయి కొంతమంది గిరిజనేతర పెత్తందారులు చట్టానికి విరుద్ధంగా అట్టి భూమిని ఆక్రమించుకొని అనుభవిస్తున్నారని వారి పై చీటింగ్ కేసు నమోదు చేయాలని గ్రామ కంతం ల భూమిని సమగ్ర సర్వే జరిపి ఆదివాసి గిరిజనులకు పంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనియెడల ఆదివాసి గిరిజన ప్రజానీకం తో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాల బాట పట్టవలసి వస్తుందని లేకుంటే రెవెన్యూ వ్యవస్థ బాధ్యత వహించాలని హెచ్చరించారు ఆదివాసీ గిరిజనుల పట్ల రెవెన్యూ అధికారులు ప్రభుత్వ అధికారులు గ్రామపంచాయతీ అధికారులు పట్టిపట్టనట్టు వ్యవహరిస్తున్నారని గత సంవత్సర కాలంగా గిరిజనులు ఆందోళన చేస్తుంటే పట్టించుకోని అధికారులు గిరిజనేతర పెత్తందార్లు ఫిర్యాదు తో రావడం గిరిజనులు మీద కేసులు పెడతామని బెదిరించడం అప్రజాస్వామిక చర్య అని దీనిని ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలి అని కోరారు గిరిజన మహిళలపై గిరిజనేతర పెత్తందారులు కొంతమంది చేయి వేసుకొని అసభ్యంగా ప్రవర్తించారని వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కాత్రేవుల తిరుపతిరావు ఇళ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు నాగరత్తమ్మ నాగమణి కళావతి స్వరూప తదితరులు పాల్గొన్నారు

## టీఆఎస్ పార్టీ 20వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



గొల్లపల్లి, ఏప్రిల్ 27 (ప్రజాపాలన ప్రతినిధి):గొల్లపల్లి మండల కేంద్రంలో తెరాస పార్టీ 20వ, ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని కోవిడ్-19 నిబంధనలను పాటిస్తూ తెరాస గొల్లపల్లి మండలశాఖ అధ్యక్షుడు బొల్లం రమేష్ ఆధ్వర్యంలో తెరాసపార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొల్లం రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమే ఏజెండాగా, తన ప్రాణాన్ని పణంగా పెట్టి తెలంగాణ ఉద్యమాన్ని నడిపించడానికి కేసీఆర్ గారు 20 వసంతాల కింద తెలంగాణ రాష్ట్ర సమితి ని స్థాపించారు అని అన్నారు.2009 లో తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో కేసీఆర్ గారు ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారని, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో తెరాస కేసీఆర్ గారు విజయవంతం అయ్యారన్నారు.తెలంగాణ వచ్చిన తరువాత అభివృద్ధే ధ్యేయంగా తెరాస ప్రభుత్వం దూసుకుపోతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నక్క శంకరయ్య,జడ్పీటీసీ గోస్కుల జలంధర్, ఏఎంసి చైర్మన్ ముస్కు లింగారెడ్డి,వైస్ ఎంపీపీ ఆవుల సత్యం,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ముస్కు కిష్టారెడ్డి,తెరాసయూత్ అధ్యక్షులు చెవుల రవీందర్ అవారి చందు,గొల్లపల్లి ఉప సర్పంచ్ మారం రాజశేఖర్,టీఆరెస్ ప్రధాన కార్యదర్శి మారంపల్లి బాబు,పట్టణ అధ్యక్షుడు చౌటపల్లి తిరుపతి నాయకులు కచ్చు కొమురయ్య, కనుకుట్ల లింగారెడ్డి,నర్సాపురం రవీందర్,నారాయణ రెడ్డి,రాంచందర్ రెడ్డి,కూనా రాజేందర్,చాడ సత్తయ్య,రత్నం తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



తాండూర్ ఏప్రిల్ 27, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తాండూర్ మున్సిపల్ చైర్మన్ స్వప్న పరిమల్ తాండూరులో తెలంగాణ పార్టీ జెండా ఆవిష్కరణ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ కౌన్సిలర్లు తెలంగాణ రాష్ట్ర సమితి నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్న రాష్ట్రం వచ్చిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ను తీసుకువచ్చి ప్రజాసంక్షేమం కోసం పాటుపడిన అని అన్నారు తెలంగాణ రాష్ట్రం కోసం టిఆర్ఎస్ పార్టీ పోరాటం చేసిందని అన్నారు.

## జర్నలిస్టులను అన్నివిధాలా
## ఆదుకోవాల్సిన భాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే

**బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర**
**ప్రధాన కార్యదర్శి గడిల శ్రీకాంత్ గౌడ్**



పటాన్చెరువు, ఏప్రిల్ 27, ప్రజాపాలన ప్రతినిధి:కరోనా సమయంలోనూ ప్రభుత్వ శాఖలతో సమానంగా విధులు నిర్వహించిన జర్నలిస్టులకు ఎలాంటి సహాయం చేయకపోవటం శోచనీయమని పటాన్ చెరు మాజీ జెడ్పీటీసీ, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడిల శ్రీకాంత్ గౌడ్ అన్నారు.ఆయన మంగళవారం పటాన్ చెరు మండల పరిధిలోని ఇస్నాపూర్ చౌరస్తా లో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రైవేట్ ఉపాధ్యాయులతో పాటు పలు ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు సైతం ఆదుకున్న ప్రభుత్వం,జర్నలిస్టుల విషయంలో ఎందుకు తాత్సర్యం చేస్తుందోనని ప్రశ్నించారు. జర్నలిస్టులకు రూ.10 వేల పారితోషికంతో పాటు, 25 కేజీల బియ్యాన్ని వెంటనే అందించాలని డిమాండ్ చేశారు . కరోనా విపత్తులో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు, షరతులు లేకుండా ప్రభుత్వం ప్రకటించిన నగదును అందజేయాలని డిమాండ్ చేశారు.

## డిసియంఎస్ గోడౌన్ లో వరి కొనుగోలు
## కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



పరిగి , ఏప్రిల్ 27, ప్రజాపాలన ప్రతినిధి : పరిగి నియోజక వర్గం దోమ మండల కేంద్రంలోని డిసియంఎస్ గోడౌన్ లో వరి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం పరిగి నియోజక వర్గ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మహేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డిసియంఎస్, పిఏసిఎస్, ఐకేపి ద్వారా నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధరకు రైతులు దాన్యం విక్రయించాలని పేర్కొన్నారు.మంగళవారం మండల పరిధిలోని దోమ, దిర్సంపల్లి, గుండాల్, దాదాపూర్, కిష్టాపూర్ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ మనోహర్ రెడ్డి, దోమ జెడ్పిటిసి నాగిరెడ్డి,సర్పంచుల సంఘం అధ్యక్షుడు కె.రాజిరెడ్డి, మండల కోప్షన్ ఖాజా పాషా,పిఏసిఎస్ ఛైర్మెన్ ప్రభాకర్ రెడ్డి,మాజీ మండలాధ్యక్షుడు రాజ్ గోపాల్ చారి, ఉప సర్పంచ్ గోపాల్ గౌడ్,డైరెక్టర్ జాకటి వెంకటయ్య,డిసియంఎస్ మేనేజర్ వెంకట్రాంరెడ్డి, రైతులు, డిసియంఎస్ గోడౌన్ ఇంచార్జి రవి బాబు పాల్గొన్నారు.

## గుమ్మడిదలలో రోజురోజుకు పెరుగుతున్న కరోనా కేసులు



గుమ్మడిదల, ఏప్రిల్ 27, ప్రజాపాలన ప్రతినిధి:గుమ్మడిదల మండలం లో కరోనా విలయ తాండవం చేస్తోంది. కరోనా వ్యాప్తి రోజురోజుకు పెరిగిపోతోంది. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన పరీక్షల్లో 57 మందికి కరోనా వైద్య పరీక్షలు నిర్వహించగా 17 మందికి పాజిటివ్ నిర్ధారణ అయిందని వైద్యుడు శ్రీధర్ పేర్కొన్నారు. కేసుల వారీగా వివరాలను వివరించారు గుమ్మడిదల లో 7, బొంతపల్లి లో 3, దోమడుగు లో 4, ఇతర చోట్ల మూడు కేసులు నమోదైనట్లు గా వైద్యులు వెల్లడించారు.

# బెల్లంపల్లిలోఘనంగా టీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



బెల్లంపల్లి మార్చి 27 ప్రజా పాలన ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర సమితి 20 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బెల్లంపల్లిలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో కోవిడ్ నిబంధనలు పాటిస్తూ మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. బెల్లంపల్లి పట్టణం లోని 27వ వార్డు లో మరియు తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దుర్గం చిన్నయ్య ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష అయిన తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పడిన టిఆర్ఎస్ పార్టీ 19 సంవత్సరాలు పూర్తి చేసుకుని 20 సంవత్సరాలు అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కరోనా మహమ్మారి ఉధృతంగా విస్తరిస్తున్న తరుణంలోని ప్రజలు, సింగరేణి కార్మికులు అవసరమైతే తప్ప బయటకు రాకుండా కరోనాకు బలికాకుండా ప్రభుత్వాలు వైద్య అధికారులు సూచించిన నియమ నిబంధనలు పాటిస్తూ బ్రతకడానికి ప్రయత్నించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ శ్వేత-శ్రీధర్, వైస్ చైర్మన్ భత్తుల సుదర్శన్, బెల్లంపల్లి పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బొడ్డు నారాయణ, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సిలివేరు నర్సింగం, ఇతర ప్రజాప్రతినిధులు, తెరాస మరియు టి బి జి కె ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు,

తెరాస జెండాను ఆవిష్కరించిన ఎంపీపీ

తెలంగాణ రాష్ట్ర సమితి 20వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బెల్లంపల్లి మండలంలోని తాళ్ల గురిజాల గ్రామంలో జెండాను ఆవిష్కరించిన బెల్లంపల్లి ఎంపీపీ గోమాస శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో గురిజాల, లంబాడితాండ, సర్పంచులు రజిత వెంకటేష్ గౌడ్, రాయమల్లు, బెల్లంపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గణేష్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు సురేందర్ గౌడ్, మాజీ ఎంపిటిసి సత్యనారాయణ, శంకర్ గౌడ్, తదితర తెరాస నాయకులు పాల్గొన్నారు.

## కష్టమర్లకు ఉత్తమ సేవలుఆర్.వి. కాంప్లెక్స్ లో ఇండిక్యాష్ ఏటీఎం సేవలు ప్రారంభం




మధిర, ఏప్రిల్ 27, ప్రజాపాలన ప్రతినిధి:మధిర మున్సిపాలిటీ పరిధిలో ఆర్ వి ఆర్ కాంప్లెక్స్ ప్రతి %వ% ఒక్కరూ ఇప్పుడున్న సాంకేతిక పరమైన టెక్నాలజీతో ఆర్థిక లావాదేవీలు ఫోన్ పే, గూగుల్ పే, ఆన్లైన్ మనీ ట్రాన్స్ఫర్ లాంటి ఎన్నో సదుపాయాలు ఉన్నప్పటికీ కస్టమర్లకు ఆర్థికపరమైన లావాదేవీలు ఏటీఎం ద్వారానే సురక్షితంగా ఉంటాయని ఆర్.వి కాంప్లెక్స్ లో ఇండిక్యాష్ ఏటీఎం ప్రారంభించిన ప్రొప్రైటర్ బొమ్మరెడ్డి గోవర్ధన్ రెడ్డి అన్నారు. సైబర్ నేరగాళ్లతో ఆన్లైన్లో డబ్బులు పోగొట్టుకున్న వారు ఎంతోమంది ఉన్నారని, ఆన్లైన్ మోసాలకు పాల్పడుతూ కుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు ఎటిఎం ద్వారానే మనీ ట్రాన్స్ఫర్ జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. 20% ఆఫర్తో ఆన్లైన్ మెడిసిన్స్ సాయి సర్వీస్ వారిమిడ్ లైఫ్ ఆన్లైన్ మెడిసిన్ షాపును ఆర్.వి కాంప్లెక్స్ లోని షాప్ నెంబర్ 21లో ప్రారంభించినట్లు ప్రొప్రైటర్ బొమ్మారెడ్డి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఆన్లైన్ సర్వీస్ ద్వారా మెడిసిన్ 20% ఆఫర్ తో పొందవచ్చని తెలిపారు. ఆర్డర్ చేసినప్పుడు జీరో పర్సంటేజ్ ఉంటుందని అన్నారు. డెలివరీ కూడా ఎటువంటి చార్జీలు వర్తించవని తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## కరోనా రోజుల్లో కనికరించండి



భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 27, ప్రజాపాలన ప్రతినిధి: జూలూరుపాడు మండల బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు తంబర్ల నరసింహారావు మాట్లాడుతూ మండలంలో అర్హులు అయిన అటువంటి వృద్ధులు వితంతువులు వికలాంగులు ఎందరో అభాగ్యులు ఎం డి ఓ ఆఫీస్ లో ప్రభుత్వ పింఛన్ స్ కోసం దరఖాస్తులు చేసుకొని ఎదురుచూపులు చూస్తున్నారు వీరి పరిస్థితి ఇంట్లో ఉంటే కరువు కాలు బయట పెడితే కరోనా ముందు గొయ్యి వెనుక నుయ్యి అన్న అటువంటి పరిస్థితుల్లో ఎలా బ్రతకాలి అనే పరిస్థితుల్లో వీరు ఉన్నారు వీరి దీన పరిస్థితి గమనించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పింఛన్లు పక్రియ జారీ చేయాలని కోరడం జరిగినది భారతదేశంలోనే మొట్టమొదట వృద్ధులకు వితంతువులకు రెండు వేల రూపాయలు వికలాంగులకు మూడు వేల పదహారు రూపాయలు ఇచ్చినటువంటి ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిది అలాంటి ప్రభుత్వం ఈ కరోనా పరిస్థితులలో పింఛన్ లబ్ధిదారులకు నెలల కొద్దీ పింఛన్లు ఆపటం కరెక్ట్ కాదు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు తంబర్ల నరసింహారావు నీలాల జానికమ్మ వీరభద్రం ఆకులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



వికారాబాద్ ఏప్రిల్ 27 ప్రజాపాలన బ్యూరో : ప్రజలందరూ కరోనా బారిన పడకుండా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆంజనేయ స్వామిని ప్రార్థించామని వికారాబాద్, తాండూర్ ఎమ్మెల్యేలు డాక్టర్ మెతుకు ఆనంద్ పైలెట్ రోహిత్ రెడ్డి లు సంయుక్తంగా తెలిపారు. మంగళవారం హనుమాన్ జయంతి సందర్భాన్ని పురస్కకరించుకొని మున్సిపల్ వరిధిలోని 15వ వార్డుకు సంబంధించిన మారుతి నగర్ లోని హనుమాన్ దేవాలయంలో వార్డ్ కౌన్సిలర్ చిట్యాల అనంత రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు వికారాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు మురళి కృష్ణ గౌడ్ లతో కలిసి ప్రత్యేక పూజా కైంకర్యాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...ఇంట్లోనే క్షేమంగా ఉంటూ హనుమంతున్ని భక్తి శ్రద్ధలతో పూజించాలన్నారు. ప్రజలందరూ కరోనా బారిన పడకుండా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో, ఉండాలని ఆంజనేయ స్వామిని ప్రార్థించారు. అత్యవసరం అయితే తప్ప ప్రజలెవ్వరూ బయటకు రావొద్దన్నారు. ప్రతి ఒక్కరూ మాస్కు ధరించి, భౌతిక దూరాన్ని పాటించాలని కోరారు. ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతి ఒక్కరు బాధ్యతగా మాస్కు ధరించాలి:రూరల్ ఎస్ఐ రమేష్ కుమార్



మధిర ఏప్రిల్ 27, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మండలం లోని మాటూరు రోడ్ల రూరల్ ఎస్ఐ రమేష్ కుమార్ ఈ సందర్భంగ్గా మాట్లాడుతూ%వ%సెకండ్ వ్వే విజృంభిస్తున్న తరుణంలో గ్రామాలలో ప్రతి ఒక్కరూ మాస్కు ధరించాలని, భౌతిక దూరం పాటిస్తూ గుంపులు గుంపులుగా ఉండవద్దని పలు గ్రామాలలో ప్రజలకు సూచించారు. చదువుకున్న యువత గ్రామంలో ప్రతి ఒక్కరికి అర్థమయ్యే విధంగా కరోనా వైరస్ గురించి వివరించాలన్నారు. హాస్పిటల్స్లో ఆక్సిజన్ కొరత ఉందని ఎవరు వైరస్ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మాటూరు సర్పంచ్, గ్రామ ప్రజలు, రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసిన కార్పొరేటర్ మద్ది యుగేంధర్ రెడ్డి

మేడిపల్లి, ఏప్రిల్27 (ప్రజాపాలన ప్రతినిధి) :టీఆర్ఎస్ పార్టీ 20వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పీర్జాదిగూడ నగరపాలక సంస్థ 11వ డివిజన్ కార్పొరేటర్ మద్ది యుగేంధర్ రెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ యుగేంధర్ రెడ్డి మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. సీఎం కేసీఆర్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొన్ని సంవత్సరాల్లోనే సీఎం కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆంజనేయ స్వామికి పూజలు



బాలపూర్, ఏప్రిల్ 27, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా మహమ్మారి నుండి ప్రజలందరినీ కాపాడాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంచాలని ఆంజనేయస్వామిని బీజేపీ నేతలు కోరారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బిజెపి కార్పొరేషన్ అధ్యక్షులు పెండ్యాల నర్సింహ్మా ఆధ్వర్యంలో గుగ్గిళ్ళ గట్టు హనుమాన్ టెంపుల్ ఆలయం వద్ద హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. బీజేపీ నేతలు అందరూ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బిజెపి నేతలు మాట్లాడుతూ...... హనుమాన్ జయంతి సందర్భంగా స్వామిని వేడుకుంటూ కరోనా మహమ్మారి వైరస్ నుండి ప్రజలందరినీ కాపాడాలని సుఖ సంతోషాలతో యావత్ తెలంగాణ ప్రజలందరూ ముఖ్యంగా కార్పొరేషన్ ప్రజలందరికీ ఆయురారోగ్యాలతో కలకాలం జీవించాలని దేవదేవుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేషన్ అధ్యక్షులు పెండ్యాల నరసింహ్మా, ముతంగి కరుణానిధి, కోడూరు సోమేశ్వర్, కార్పొరేషన్ కార్పొరేటర్లు పసునూరి బిక్షపతి చారి, ఏ. అమర్నాథ్ రెడ్డి, కీసర హరినాథ్ రెడ్డి, నాగరాజు, శ్రావణ్ పాండు, భాస్కర్, వినేష్, భాజపా కార్యకర్తలు, నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మధిర ఏప్రిల్ 27, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్ఎస్) 20 మధిర మున్సిపాలిటీ పరిధిలో 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఆవిర్భవ దినోత్సవం కార్యక్రమంలో ఈరోజు మధిర టిఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పతంగ్ ఆవిష్కరణ జరిగింది అనంతరం కేసీఆర్ ప్రభుత్వం దేశంలోనే కెసిఆర్ పెట్టిన సంక్షేమ ఫలాలు ప్రజలందరికీ అందాయని రాబోయే కాలంలో కూడా కెసిఆర్ అడుగుజాడల్లో అందరం కలిసి పని చేస్తామని అదేవిధంగా కెసిఆర్ రైతులకు అన్ని కులాలు సంక్షేమ ఫలాలు అందుతాయని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ బాధ్యులుకనుమూరి వెంకటేశ్వరరావు పట్టణ కార్యదర్శి అరిగా శ్రీనివాస రావు మున్సిపల్ ఫోర్ లీడర్ వై వి అప్పారావు కౌన్సిలర్ ఇక్బాల్ టిఆర్ఎస్ నాయకులు ముత్తవరపు ప్యారి గద్దల నాని కో ఆప్షన్ కొట్టారు రాఘవులు శివాలయం ధర్మకర్త బత్తుల శ్రీనివాసరావు వినాయకుడి గుడి ధర్మకర్త కృష్ణా నాయక్ రామాలయం ధర్మకర్త ఆవుల రామకృష్ణ జే వీ రెడ్డి కొంచెం కృష్ణ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## వ్యాపారస్తులు జాగ్రత్తలు పాటించాలి:దోమ సర్పంచ్ రాజిరెడ్డి

పరిగి, ఏప్రిల్ 27, ప్రజాపాలన ప్రతినిధి:పరిగి నియోజక వర్గం, వ్యాపారులు జాగ్రత్తలు పాటించి కరోనాను కట్టడి చేయాలనీ దోమ సర్పంచ్ కె. రాజిరెడ్డి అన్నారు. మంగళవారం దోమ పంచాయతీలో కరోనా కట్టడి విషయంపై పలు రకాల వ్యాపారస్తులతో నిర్వహించిన సమావేశంలో మహమ్మారి కరొన కట్టడికి చర్యలు తీసుకునే విషయంలో జరిగిన చర్చలో వ్యాపారస్తులు కొందరు సమయం పెడితే ఒకే సారి దుకాణాల దగ్గర గుంపులు గుంపులుగా వొస్తారని, జనానికికొన్ని సమయల్లో అవసరం ఉన్న వస్తువులకు వొచ్చి ఇవ్వాలని కచ్చితంగా అడగడంతో కాదన లేకపోతమని అందుకు పంచాయతీ నిర్ణయం తీసుకోవాలని. దుకాణాలకు తాడు కట్టి శానిటేషన్ పెడతామణి దుకాణాల ముందు సామజిక దూరం పాటించేలా చర్యలు తీస్కుంటూ బయట గ్రామాల వారు వొచినప్పుడు మరింత జాగ్రత పడతామణి దుకాణ దారులు పేర్కొనగా. అన్ని జాగ్రత్తలు తీసుకోని వైరస్ వ్యాప్తిని అరికట్టాలని సర్పంచ్ రాజిరెడ్డి కోరారు. ముక్యంగా హొటల్ వాళ్ళు కూర్చో పెట్టుకోరాదని చెప్పారు. మంగళవారం జరిగే సంతలో సామజిక దూరం పాటించేలా కూరగాయల వారికీ అవగాహన కల్పించాలని, పంచాయతీ సిబ్బందికి సర్పంచ్ రాజిరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోపాల్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి సంతోషీ. సభ్యులు లక్ష్మణ్. రమేష్. లావణ్య. వసంత రావు. మైను, నవీన్ కుమార్. సాయి, వ్యాపారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## దేశ రాజకీయాల్లో టీఆర్ఎస్ ముద్ర:వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ ఏప్రిల్ 27, ప్రజాపాలన ప్రతినిధి:టీఆర్ఎస్ పార్టీ దేశ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిందని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. మంగళవారం టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే ఇంటి ఆవరణలో టీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... 2001,ఏప్రిల్ 27న టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిందని గుర్తు చేశారు. అత్యధికులు 1969నాటి ఉద్యమ కారులు, విద్యావంతులు, మేధావులేనని పేర్కొన్నారు. పార్లమెంటరీ పంథాలో తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక ఎజెండాగా టీఆర్ఎస్ ఆవిర్భవించిందని వివరించారు. అప్పట్లో ఉద్యమమే ఊపిరిగా మారిన కేసీఆర్ రాష్ట్రంలో యువతను పెద్దవారిని అందర్నీ ఏక తాటిపై నడిపించారన్నారు. కరోనా నేపథ్యంలో పార్టీ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరపలేకపోయామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ముత్యం రెడ్డి, ఏఎంసి చైర్మన్ విజయ్ కుమార్, సర్పంచుల సంఘం అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, కౌన్సిలర్లు, మాజీ జెడ్పీటీసీ ముత్తాహార్ షరీఫ్, కో ఆప్షన్ సభ్యులు, పార్టీ


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | కొల్చారం | 9912532909 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| టి. సురేష్‌చారి | ఆసిఫాబాద్ | 9000983108 |
| అన్వర్ బాషా | కుత్బుల్లాపూర్ | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |



సిద్ధిపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి హరీష్ రావు.

## రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న పార్టీ టీఆర్ఎస్ :మేయర్ జక్క వెంకట్ రెడ్డి



మేడిపల్లి, ఏప్రిల్27 (ప్రజాపాలన ప్రతినిధి )తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఏకైక పార్టీ టీఆర్ఎస్ పార్టీ అని పీర్జాదిగూడ నగరపాలక సంస్థ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. టీఆర్ఎస్ పార్టీ 20వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడిపల్లి పార్టీ కార్యాలయం ఆవరణలో కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలతో కలిసి మేయర్ జక్క వెంకట్ రెడ్డి టీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎన్నో ఒడిదుడుకుల మధ్య సాధించి, తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న పార్టీ టీఆర్ఎస్ పార్టీ అని కొనియాడారు. సీఎం కేసీఆర్ మరియు కేటీఆర్ నాయకత్వంలో పార్టీ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్లాలని మేయర్ వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొడే పోచయ్య, దొంతిరి హరిశంకర్ రెడ్డి, ఎంపల్ల అనంత్ రెడ్డి, సుభాష్ నాయక్, మద్ది యుగేందర్ రెడ్డి, నాయకులు బొడిగే కృష్ణా గౌడ్, బండారు రవీందర్, బైటింటి ఈశ్వర్ రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి, ప్రభు, కర్రె బలరాం, జయేందర్, నిర్మల, మల్లం వెంకటేష్, ప్రశాంత్, పన్నా భాయ్, చిరంజీవి పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు,ఏప్రిల్ 27, ప్రజాపాలన ప్రతినిధి:నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల స్వరాష్ట్రకాంక్షను సాకారం చేసిన ఘనత టిఆర్ఎస్ పార్టీకి,ముఖ్యమంత్రి కేసీఆర్ కె దక్కిందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. టిఆర్ఎస్ పార్టీ 21వ ఆవిర్భావ దినోత్సవం లో భాగంగా మంగళవారం పటాన్చెరు పట్టణంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



పటాన్చెరు,ఏప్రిల్ 27, ప్రజాపాలన ప్రతినిధి:పటాన్చెరు పట్టణంలోని సరాయి హనుమాన్ మందిరంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల్లో స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కట్టాడిలో భాగంగా ప్రజలందరూ కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా జయంతి వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు.

## తెరాస 20వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



బీరుపూర్, ఏప్రిల్ 27 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండలంలోని బీరుపూర్ తుంగర్ కొల్వాయి కమ్మునూర్ నర్సింహులపల్లి తదితర గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ 20వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ జెండాలను ఎగరేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు నారపాక రమేష్ గ్రామశాఖ అధ్యక్షుడు పుదూరి సుధాకర్ ముప్పాల రాంచందర్ రావు ఘర్షకుర్తి శిల్పరమేష్ ముక్క శంకర్ కోలుముల రమణ నల్ల మహిపాల్ రెడ్డి ఏలుగందుల లక్ష్మీ అనిల్ రిక్కల ప్రభాకర్ పర్వతం రమేష్ గంగధరి సంతోష్ బందెల రాజేశం అజ్మీర ప్రభాకర్ బోడ సాగర్ ఏసుదాసు శీలం రమేష్ రామకిస్టు గంగాధర్ రామచంద్రమ్ గుండ సురేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు






బాలపూర్:ఏప్రిల్ 27, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర సాధించుకున్న నీళ్లు, నిధులు ,నియామకాలు అదే విధంగా ముందంజగా బంగారు తెలంగాణ వైపు అడుగులు వేస్తున్న 21వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్, కేటీఆర్, పాలకవర్గ నమితి ప్రజల కోసం కృషి చేస్తున్నారని కార్పొరేషన్ మేయర్ పేర్కొన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని టీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో 21 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కార్పొరేషన్ మేయర్ పారిజాత నరసింహారెడ్డి పాల్గొని టిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.....2001 ఏప్రిల్ 27న తెలంగాణ రాష్ట్ర సమితి గా మొదలైన ఆనాడు కరెంటు చార్జీల పెంపునకు వ్యతిరేకంగా ఉద్యమకారునిగా కేసీఆర్ వినిపించిన దిక్కారపు మాటే... నేటి తెలంగాణలో కోటి ఎకరాల మాగాణంలోకి వేసిన బాట... తెలంగాణ ప్రగతి కోసం నాడు సృష్టించిన జలదృశ్యం అని అన్నారు. అదేవిధంగా కరోనా మహమ్మారి యావత్ తెలంగాణ రాష్ట్రం నుండి తరిమికొట్టాలని ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. కరోనా లక్షణాలున్న వాళ్లు ఇంటికి పరిమితమై జాగ్రత్తలు తీసుకోండి ఇతరులకు తెలియకుండా భౌతిక దూరం పాటిస్తూ ఏదైనా అవసరం ఉంటేనే బయటికి రావడం అది ఒక బాధ్యతగా భావించి. ప్రతి ఒక్కరు తెలంగాణ రాష్ట్ర 21 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పేరుపేరునా కోరుకుంటున్నాను అని అన్నారు. కార్పోరేషన్ టీఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి మాట్లాడుతూ.... ఒక ఉద్యమకారుడే రాజకీయ పార్టీగా చేర్చిన టిఆర్ఎస్ పార్టీ మన కేసీఆర్ నాయకత్వంలో పాలకవర్గ సమితిలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు చేదోడు వాదోడుగా ఉన్న సీఎం అని కొనియాడారు. మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పిలుపుమేరకు ఎల్లవేళలా కార్యకర్తలు పార్టీ శ్రేయోభిలాషులు ఎల్లప్పుడు సంపూర్ణంగా పార్టీలో పని చేస్తామని, అలాగే కరోనా జాగ్రత్తలు పాటించాలని, జెండా ఆవిష్కరణ కు వచ్చిన ప్రతి ఒక్కరికి టిఆర్ఎస్ సీనియర్ నాయకులకు కార్యకర్తలకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ ఎస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి శోభా ఆనంద్ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి, సూర్ణగంటి అర్జున్ , ఏనుగు రాంరెడ్డి , బొయపల్లి ధీపికా శేఖర్ రెడ్డి , ముత్యాల లలిత కృష్ణ, లిక్కి మమత కృష్ణ రెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షులు పి.సంతోష్, మహిళా అధ్యక్షురాలు అమృత నాయుడు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేను వాక్సిన్ తీసుకున్నా..మీరు తీసుకోండి



వికారాబాద్,ఏప్రిల్ 27, ప్రజాపాలన ప్రతినిధి:వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన 100 పడకల ఆస్పత్రిని సందర్శించిన విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వికారాబాద్ ఏప్రిల్ 27 ప్రజా పాలన బ్యూరో : తెలంగాణలో అందరికి వాక్సినేషన్ ప్రక్రియ మే 1 నుండి ప్రారంభం అవుతున్నందున తగిన ఏర్పాట్లు చేయాలని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధికారులకు ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లో ఏర్పాటు చేసిన 100 పడకల ఆసుపత్రిని వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, కలెక్టర్ పౌసుమి బసు, జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, వైద్య సిబ్బందితో కలిసి సందర్శించిన మంత్రి సబితా రెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ..న్నేను వాక్సిన్ తీసుకున్న- మీరు తీసుకోండని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజలతో పాటు వలస కార్మికులు, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన వారికి కూడా ఉచిత వాక్సిన్ కార్యక్రమం చేపట్టాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారని పేర్కొన్నారు. కరోనా లోను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల క్షేమం కోసం కోవిడ్ కట్టడికి నిరంతరం అధికారులతో మాట్లాడి పరిస్థితి ని సమీక్షిస్తున్నారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ త్వరగా కోలుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. కరోనాతో ఇబ్బంది పడుతున్న ప్రజాలంతా కోలుకోవాలన్నారు. వాక్సిన్ తోనే కరోనా చైన్ విడగొట్టడం సాధ్యమని ఆ దిశగా ప్రజలంతా ప్రభుత్వం తో కలిసి రావాలని పిలుపునిచ్చారు. వికారాబాద్ లో త్వరలో ఆర్ టి-పి సి ఆర్ సెంటర్ ఏర్పాటు చేయనున్నామని వ్యక్తపరిచారు. వాక్సిన్ కు, కరోనా టెస్టులకు వచ్చే వారు దూర దూరంగా ఉండేలా చూడాలని,ఈ కేంద్రాలు కూడా ఒకే దగ్గర కాకుండా దూరంగా ఏర్పాటు చేయాలని సూచించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రలను ప్రారంభించిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



పరిగి, ఏప్రిల్ 27 ప్రజాపాలన ప్రతినిధి : నియోజక వర్గం, పరిగి మండల పరిధిలోని రాఘవపూర్,సుల్తాన్ పూర్ గ్రామలలో మంగళవారం పౌరసరఫరాల సంస ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,స్థానిక శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి, %ణజజదీ% చైర్మన్ మనోహర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి అని రైతులకోసం అనేక సంక్షేమ పథకాలు తెచ్చాడని ఇంకా మంచి పథకాలు తెస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, హరిప్రియ ప్రవీణ్ రెడ్డి, సురేందర్,సర్పంచ్ జగన్, ఎంపీటీసీ ఉమాదేవిలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు :ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



పరిగి, 27 ఏప్రిల్ ప్రజాపాలన ప్రతినిధి : పరిగి నియోజక వర్గం, దోమ మండల కేద్రం లో మంగళవారం టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పరిగి ఎమ్మెల్యేకొప్పుల మహేష్ రెడ్డిదోమ మండలకేద్ర%శీ%లో ప్రధాన చౌరస్తా వద్ద టీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టీఆర్ఎస్ దేశరాజకీయాల్లో చెరగని ముద్ర చేసిందని అన్నారు. 2001,ఏప్రిల్ 27న టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిందన్నారు. నాటి కార్యక్రమంలో పాల్గొన్నవారిలో అత్యధికులు 1969నాటి ఉద్యమ కారులు, విద్యావంతులు, మేధావులే అని పేర్కొన్నారు. పార్లమెంటరీ పంథాలో తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక ఎజెండాగా టీఆర్ఎస్ ఆవిర్భవించిందని పేర్కొన్నారు. అప్పట్లో ఉద్యమ ఊపిరిగా మారిన కేసీఆర్ .. రాష్ట్రంలో యువతను పెద్దవారిని అందర్నీ ఏక తాటిపై నడిపించారన్నారు.అయితే కరోనా నేపథ్యంలో పార్టీ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరపలేకపోయామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగిరెడ్డి. సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజి రెడ్డి. పి ఎ సి ఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి.ఉప సర్పంచ్ గోపాల్ గౌడ్ మాజీ ఎంపీపీ రాజగోపాల్ చారి. కో ఆప్షన్ ఖాజా పాషా. వెంకటయ్య.వార్డ్ సభ్యులు లక్ష్మణ్. సాయి రమేష్ మైను. తెరాస బృంద సభ్యులు పాల్గొన్నారు.

# కరోనా వ్యాధితో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టులకు ప్రభుత్వం యాబై లక్షల నష్టపరిహారం ఇవ్వాలి

పరిగి 27 ప్రజాపాలన ప్రతినిధి : కోవిడ్ బారినపడి ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టులకు యాభై లక్షల నష్టపరిహారం ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకోవాలని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (జాట్) రాష్ట్ర అధ్యక్షుడు బాలస్వామి డిమాండ్ చేశారు.వికారాబాద్ జిల్లా పరిగి పట్టణ కేంద్రంలో ని ఎస్వీ గార్డెన్ లో జాట్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జర్నలిస్టులు - ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో జాట్ రాష్ట్ర అధ్యక్షులు బాలస్వామి బిజెపి జిల్లా అధ్యక్షులు సదానంద రెడ్డి పాల్గొన్నారు.కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ఫ్రంట్ వారియర్స్ తో సమానంగా ప్రాణాలను ఫణంగా పెట్టి పని చేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. కరోనాతో మృతి చెందిన జర్నలిస్ట్ కుటుంబాలకు ప్రభుత్వం యాభై లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.వికారాబాద్ జిల్లా జాట్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి సీనియర్ పాత్రికేయులు, ప్రజాసంఘ నాయకులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి:కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్



మేడిపల్లి, ఏప్రిల్27 (ప్రజాపాలన ప్రతినిధి) హబ్సిగూడ డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి పనులను సకాలంలో పూర్తిచేయాలని స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ అధికారులకు సూచించారు. డివిజన్ పరిధిలోని కాకతీయనగర్, పిఎస్ కాలనీ, జై సంతోష్ నగర్, మధురనగర్లలో జరుగుతున్నటువంటి అండర్ గ్రౌండ్ వర్షపు నీరు మరియు డ్రైనేజి మరియు అభివృద్ధి పనుల గురించి మున్సిపల్ అధికారులతో కలిసి కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డివిజన్లో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ నాగేందర్, డిఈ నాగమణి, ఏఈ కీర్తీ పాల్గొన్నారు.

## గుర్రంగూడ లో హనుమాన్ జయంతి వేడుకలు



బాలపూర్:(ప్రతినిధి) ప్రజాపాలన : హనుమాన్ జయంతి సందర్భంగా స్వామిని దర్శించుకునేందుకు భక్తులు తరలి వచ్చారు. బాలాపూర్ మండలం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ కార్పొరేటర్ సమక్షంలో గుర్రం గూడాలోనీ హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ.... ఇప్పుడున్న పరిస్థితుల్లో మహమ్మారిని తరిమికొట్టాలని అంటే మాస్కులు ధరించి భౌతిక దూరం పాటించి అత్యవసరం ఉంటేనే బయటికి రావాలినీ భక్తులందరూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుర్రం గూడా కాలనీ వాసులందరూ పాల్గొన్నారు

## మత్స్యగిరి ఆలయంలో స్వాతి కళ్యాణం మహోత్సవం



వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గల శ్రీ మత్స్య గిరి లక్ష్మి నరసింహా స్వామి వారి కొండ పైన మంగళవారం రోజున స్వాతి నక్షత్రం సందర్భంగా శ్రీ మత్స్య గిరి లక్ష్మి నరసింహ స్వామి వారి కళ్యాణం మహోత్సవం అర్చకుల చే అంతరంగికవుంగా నిర్వహించారు.ఈఓ కె రవి కుమార్,చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి,ధర్మకర్తలు, అర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు.



## కంప్లీట్ యాక్టర్ ని బయటకు తీస్తున్న నేచురల్ యాక్టర్..!



నేచురల్ స్టార్ నాని 'అష్టాచమ్మా' సినిమాతో హీరోగా పరిచయమై తన సహజమైన నటనతో ప్రేక్షకులకు దగ్గరయ్యాడు. ఈ క్రమంలో 'అలా మొదలైంది' 'పిల్ల జమిందార్' 'ఈగ' 'ఎవడే సుబ్రహ్మణ్యం' 'భలే భలే మగాడివోయ్' 'కృష్ణగాడి వీర ప్రేమగాధ' 'జెంటిల్ మ్యాన్' 'మజ్ను' 'నేను లోకల్' 'నిన్ను కోరి' 'ఎంసీఏ' 'జెర్సీ' వంటి విజయాలను అందుకున్నాడు. మినిమమ్ గ్యారంటీ హీరోగా చేతినిండా సినిమాలతో నిర్మాతల హీరో అయ్యాడు. మంచి నటుడిగా ఆల్రేడీ జనాల గుర్తింపు సంపాదించిన నాని.. కమర్షియాలిటీ వైపు అడుగులు వేస్తున్నాడు.ఫ్యామిలీ ఎంటర్టైనర్ అని చెప్తున్న 'టక్ జగదీష్' చిత్రంలో చాలా కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్నాయని టాక్ నడుస్తోంది. ఇది పక్కన పెడితే దీని తర్వాత వచ్చే సినిమాలతో నాని తనలోని కంప్లీట్ యాక్టర్ ని బయటకు తీయాలని ట్రై చేస్తున్నట్లు తెలుస్తోంది. నాని ప్రస్తుతం 'శ్యామ్ సింగ రాయ్' తో పాటుగా 'అంటే.. సుందరానికీ!' అనే సినిమా చేస్తున్నాడు. ఇప్పటి వరకు విడుదల చేసిన ఈ చిత్రాలకు సంబంధించిన ప్రచార చిత్రాలు చూస్తే తనలో దాగి ఉన్న నటుడిని పూర్తిగా బయటకు తీయడానికి ట్రై చేస్తున్నట్లుగా అనిపిస్తోంది.అయితే టాలీవుడ్ లో పర్ఫార్మెన్స్ పరంగా కొత్తగా ట్రై చేసిన తెలుగు హీరోల్ని ఆడియెన్స్ ఎక్కువ శాతం రిజెక్ట్ చేస్తూనే ఉన్నారు. ప్రయోగాలు మంచిదే కానీ మీటర్ దాటితేనే మేటర్ లేదని ప్రేక్షకులు థియేటర్లకి దూరంగా ఉంటారు. ఇప్పుడు నాని నటిస్తున్న రెండు సినిమాలు కూడా విభిన్నమైనవే. అందులోనూ ఆయన కెరీర్ లోనే హయ్యెస్ట్ బడ్జెట్ తో తెరకెక్కుతున్నాయి. ఈ నేపథ్యంలో 'శ్యామ్ సింగ రాయ్' 'అంటే.. సుందరానికీ!' సినిమాలను ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారో చూడాలి.

## తగ్గేదేలేదంటున్న బన్నీ, సుక్కూ



టాలీవుడ్ పరిశ్రమలో రూపుదిద్దుకుంటున్న క్రేజీ ప్రాజెక్టుల్లో 'పుష్ప' కూడ ఒకటి. సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జు చేస్తున్న సినిమా ఇది. ఈ సినిమా మీద ప్రేక్షకుల్లో భారీ అంచనాలే ఉన్నాయి. ఫస్ట్ లుక్, టీజర్ ఇలా అన్నీ ఆకట్టుకోవడం, బన్నీ మొదటిసారి చేస్తున్న పాన్ ఇండియా సినిమా కావడంతో ప్రేక్షకులు, అభిమానులు చాలా ఆసక్తిగా ఉన్నారు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ కేటాయించి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. మొదటి లాక్ డౌన్ మూలంగా ఇప్పటికే సినిమా ఆలస్యం అయింది. అందుకే సుక్కూ టీమ్ కరోనా సెకండ్ వేవ్ ప్రభావానికి కూడ భయపడకుండా వర్క్ చేసుకుంటూ వెళ్తున్నారు. సెకండ్ వేవ్ ఉధృతంగా ఉన్న నేపథ్యంలో ఇండస్ట్రీలో పెద్ద సినిమాలన్నీ నిలిచిపోయాయి. ఆలస్యమైనా పర్వాలేదు అంతా కుదురుకున్నాకే షూటింగ్ చేద్దామని అనుకుంటున్నారు హీరోలు, దర్శకులు. కానీ సుకుమార్, బన్నీ మాత్రం రిస్క్ చేసైనా సరే సినిమాను అనుకున్న సమయానికి కంప్లీట్ చేయాలని చూస్తున్నారు. ప్రస్తుతం వికారాబాద్ అడవుల్లో షూటింగ్ జరుగుతోంది. బన్నీ, సుకుమార్ కమిట్మెంట్ చూస్తుంటే ఒకింత ఆశ్చర్యం కలుగకమానదు. చూడబోతే సుకుమార్ చెప్పినట్టే ఆగష్టు 13వ తేదీకి సినిమాను విడుదలచేసి తీరేలా ఉన్నారు.

## పుష్ప సీక్రెట్స్ పై అన్నీ ఓపెన్ గానే రష్మిక



ఆర్.ఆర్.ఆర్– కేజీఎఫ్ 2 లాంటి భారీ పాన్ ఇండియా చిత్రాల గురించి అభిమానుల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. వాటితో పాటు ఆచార్య– పుష్ప లాంటి భారీ చిత్రాల్ని పాన్ ఇండియా కేటగిరీలోనే చూస్తున్నారు. ముఖ్యంగా బన్ని ఈసారి హిందీ మార్కెట్ ని టార్గెట్ చేస్తూ పుష్ప సినిమాలో నటిస్తున్నారు.అసలు ఈ సినిమాపై ఎంతటి క్రేజు ఉంది? అన్న ప్రశ్నకు కథానాయిక రష్మిక మందన సరైన ఆన్సర్ ఇచ్చారు. పెద్ద తెరపై పుష్పను ప్రేక్షకులు ఖచ్చితంగా ఇష్టపడతారని అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకొని షూటింగ్ పూర్తి స్థాయిలో జరుగుతోందని రష్మిక అన్నారు.అల్లు అర్జున్ అంత పెద్ద స్టార్.. సుకుమార్ లాంటి క్రేజీ డైరెక్టర్ .. ప్రతిష్ఠాత్మక మైత్రి మూవీ మేకర్స్ కలయిక తోనే బోలెడన్ని అద్భుతాలు జరగనున్నాయని రష్మిక అభిప్రాయపడ్డారు.ఈ కలయికే ఒక అద్భుతం అయినప్పుడు ఇంకా ఏమి కావాలని ప్రేక్షకులను అడుగుతున్నారు రష్మిక. అల్లు అర్జున్ ను ఒకే మాటలో వర్ణించాలంటే...అతను నిజంగా స్వీటెస్ట్ పర్సన్ అని.. ఎవరినీ ఎక్కువగా పొగిడేయనని కూడా రష్మిక అన్నారు. అన్ని జాగ్రత్తలతో పుష్ప షూటింగ్ చేస్తున్నామని కూడా రష్మిక వెల్లడించారు.ఈ చిత్రంలో మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ విలన్ గా నటిస్తున్న సంగతి తెలిసిందే. అతడి రాకతో ఈ చిత్రంపై అంచనాలు మరింత పెరిగాయి. పుష్ప ఆగస్టు 13 న విడుదల కానుంది. సెకండ్ వేవ్ శాంతిస్తే అన్నీ సానుకూలంగా జరుగుతాయనే ఆశిస్తున్నారు.

# సినిమాల్లోకి చిరంజీవి కూతురు!



మెగాస్టార్ చిరంజీవి తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఓ వట వృక్షంలా ఉన్నారు. ఎవరి అండా లేకుండా ఇండస్ట్రీలో నెంబర్ వన్ స్థాయికి చేరుకున్నారు. అయితే.. ఆయన నట వారసులకు అలాంటి ఇబ్బంది లేదు ఈజీగా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టేస్తున్నారు. అయితే.. ఇప్పటి వరకూ అందరూ హీరోలే వచ్చారు. నాగబాబు కూతురు రెండు మూడు చిత్రాల్లో కనిపించింది. ఇప్పుడు మెగా డాటర్ రంగంలోకి దిగుతున్నారు.చిరు పెద్ద కూతురు సుస్మిత. ఇప్పటికే క్యాస్టూమ్ డిజైనర్ గా చిరు చరణ్ చిత్రాలకు వర్క్ చేశారు. అయితే.. ఇప్పుడు ఆమె నిర్మాతగా మారబోతున్నారు. ఇప్పటికే భర్త విష్ణుతో కలిసి 'గోల్డ్ బాక్స్ ఎంటర్ టైన్మెంట్' స్థాపించిన సుస్మిత.. 'షూటౌట్ ఎట్ ఆలేరు' పేరుతో వెబ్ సిరీస్ కూడా నిర్మించారు. ఇప్పుడు వెండితెరపై ప్రయాణం మొదలు పెట్టేందుకు సిద్ధమయ్యారు.యితే.. తమ జర్నీని రీమేక్ తోస్టార్ట్ చేయబోతున్నట్టు సమాచారం. ఈ మేరకు ఓ తమిళ్ సినిమా రీమేక్ హక్కులు కూడా కొనుగోలు చేసినట్టు తెలుస్తోంది. ఆ సినిమా పేరు '8 తొట్టకల్'. నాలుగేళ్ల క్రితం విడుదలైన ఈ సినిమా మంచి విజయం సాధించింది. కన్నడలోకి రీమేక్ చేయగా.. అక్కడ కూడా సూపర్ హిట్ గా నిలిచింది. దీంతో.. ఈ చిత్రాన్ని తెలుగులో రీమేక్ చేయాలని నిర్ణయించుకున్నారట సుస్మిత.ఈ మూవీ ఒక సస్పెన్స్ థ్రిల్లర్. ఓ కేసు విచారణలో హీరో అయిన పోలీస్ తన రివాల్వర్ పోగొట్టుకుంటాడు. అది ఎన్నో పరిణామాలకు దారితీస్తుంది. ఈ ఇంట్రస్టింగ్ లైన్ ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంది. దీన్ని తెలుగులో ఓ యువహీరోతోనే ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం. మరి అది ఎవరు? ఎప్పుడు మొదలవుతుంది? అన్నది చూడాలి.

## 'సర్కారు'లో డైరెక్టర్ మార్క్ హైలైట్స్..?




టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం సర్కారు వారి పాట సినిమాతో బిజీగా ఉన్నాడు. ప్రస్తుతం ఈ సినిమా సెకండ్ షెడ్యూల్ శరవేగంగా జరుపుకుంటుంది. ఇదిలా ఉండగా.. ఎప్పటికప్పుడు సర్కార్ పాట గురించి ప్రేక్షకులకు అప్డేట్స్ అందిస్తూనే ఉన్నారు మేకర్స్. తాజాగా ఈ సినిమా గురించి మరో క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. అదేంటంటే.. ఈ సినిమా కామెడీ సన్నివేశాలు ఓ రేంజిలో అలరించనున్నట్లు టాక్. ప్రతి సినిమాలో డైరెక్టర్ పరశురామ్ తను మార్క్ కామెడీతో ఆకట్టుకుంటారు. ఈసారి సర్కారులో కూడా కమెడియన్స్ సప్తగిరి ప్రియదర్శి అనసూయ కామెడీ ట్రాక్ సెకండ్ హాఫ్ లో హిల్లేరియస్ గా ఉండబోతుందని టాక్.ఈ సినిమాలో మహేష్ బాబు మాంచి సరదా క్యారెక్టర్ లో కనిపించనున్నాడట. భారీ బ్యాంకు కుంభకోణాల నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో మహేష్ స్టైలిష్ బ్యాంకు ఎంప్లాయిగా కనిపిస్తాడని ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాలో మహేష్ సరసన రంగ్ దే బ్యూటీ కీర్తిసురేష్ నటిస్తోంది. అసలే అమ్మాయిలకు ప్రిన్స్ అయినటువంటి మహేష్ జోడిగా కుర్రాళ్లకు ఫేవరేట్ అయిన కీర్తి అనేసరికి ఫ్యాన్స్ ఓ రేంజిలో ఎక్సపెక్ట్ చేస్తున్నారు. ఈ క్రేజీ కాంబినేషన్ ఎలా ఉండబోతుందో చూడాలి. ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ 14ప్లస్ రీల్స్ వారితో పాటుగా మహేష్ బాబు కూడా నిర్మిస్తున్నాడు. తమన్ నాలుగోసారి మహేష్ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమాను వచ్చేఏడాది సంక్రాంతి కానుకగా రిలీజ్ చేయనున్నారు మేకర్స్.

## విడుదలైన రెండు వారాలకే ఓటిటిలోకి 'చేజింగ్'




ప్రస్తుతం సినీ ఇండస్ట్రీలో కోవిడ్ ఎఫెక్ట్ అనేది క్లారిటీగా కనిపిస్తుంది. ప్రతిరోజూ దేశంలో లక్షల్లో కరోనా కేసులు నమోదు అవుతుండటంతో విడుదల కావాల్సిన సినిమాలు వాయిదా పడుతున్నాయి. అలాగే ఓవైపు విడుదలైన సినిమాలకు ఆదరణ లేదు. కరోనా కారణంగా జనాలు థియేటర్లకు రావడం తగ్గిపోయింది. అందుకు నిదర్శనంగా ఇటీవలే విడుదలైన చాలా సినిమాలున్నాయి. ఇటీవలే తమిళ యాక్ట్రెస్ వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధానపాత్రలో నటించిన చేజింగ్ మూవీ ఏప్రిల్ 16న థియేట్రికల్ రిలీజ్ అయింది. కే వీరకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. కరోనా ఎఫెక్ట్ కారణంగానే ఈ సినిమాకు ఆదరణ దక్కలేదని మేకర్స్ చెబుతున్నారు.అయితే ఈ సినిమా విడుదలైన రెండు వారాలకే ఓటిటిలో స్ట్రీమింగ్ కాబోతుంది. అంటే ఏప్రిల్ 30న సినిమాను "సింప్లీ సౌత్" అనే ఓటిటిలో స్ట్రీమింగ్ చేయనున్నారు మేకర్స్. ఈ విషయం ఖరారు చేస్తూ తాజాగా మేకర్స్ అధికారిక ప్రకటన వదిలారు. ఇదిలా ఉండగా.. వరలక్ష్మి తమిళంతో పాటు తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా సుపరిచితమే. ఎందుకంటే తెలుగులో క్రాక్ సినిమాతో నెగటివ్ పాత్రలో మెప్పించిన వరలక్ష్మి.. ఆ తర్వాత నాంది సినిమాలో లాయర్ పాత్రలో ప్రేక్షకులకు బాగా దగ్గరైంది. ఓ వైపు మెయిన్ లీడ్ రోల్స్ చేస్తూనే మరోవైపు భారీ సినిమాలలో డిఫరెంట్ రోల్స్ చేసుకుంటూ వెళ్తోంది. ప్రస్తుతం ఆమె చేతినిండా సినిమాలతో బిజీగా ఉంది. తమిళంతో పాటు తెలుగు కన్నడ భాషల్లో ఒక్కో సినిమా చేస్తోంది. చూడాలి మరి చేజింగ్ మూవీ ఓటిటిలో సక్సెస్ అవుతుందేమో!

## ఈ మూవీకి స్టార్ విలన్ హైలైట్ కాబోతున్నాడా..??




తమిళ డైరెక్టర్ కం స్టార్ యాక్టర్ సముద్రఖని పుట్టినరోజు సందర్భంగా తాజాగా ఆయన ఫస్ట్ లుక్ విడుదల చేశారు పంచతంత్రం సినిమా మేకర్స్. ఈ సినిమాలో సముద్రఖని 60ఏళ్లు పైబడిన వృద్ధుడి పాత్రలో కనిపించనున్నాడు. అయితే ఫస్ట్ లుక్ రిలీజ్ చేసిన మేకర్స్ ఈ సినిమాలో సముద్రఖని క్యారెక్టర్ చాలా హైలైట్ అవుతుందని చెప్పుకొచ్చారు. అలాగే ఈ సినిమాలో సముద్రఖని ఓ రిటైర్డ్ బ్యాంకు ఎంప్లాయ్ పాత్రలో కనిపించనున్నట్లు తెలిపారు. ఫస్ట్ లుక్ చూస్తే చాలా ఆసక్తికరంగా ఉంది. ఈ సినిమాలో ఆయన పాత్ర ప్రతి ఒక్కరి జీవితంలో తమ తండ్రిని తలపిస్తుందని చెప్పారు. మరో పది రోజులలో పంచతంత్రం షూటింగ్ పనులు పూర్తవుతాయట. అలాగే పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కూడా వేగంగా జరుగుతుందని తెలిపారు.అయితే ఈ సినిమాలో సముద్రఖనితో పాటుగా బ్రహ్మానందం స్వాతి శివాత్మిక రాజశేఖర్ రాహుల్ విజయ్ నరేష్ అగస్త్య కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈ లైఫ్ డ్రామా సినిమాను పులిపాక హర్ష తెరకెక్కిస్తున్నాడు. అఖిలేష్ వర్ధన్ సృజన్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇదిలా ఉండగా.. ఈ నేషనల్ అవార్డు యాక్టర్ ప్రస్తుతం భారీ సినిమాలతో బిజీగా ఉన్నాడు. తెలుగులో పాన్ ఇండియా మూవీ ఆర్ఆర్ఆర్ సినిమాలో కీలకపాత్ర పోషిస్తూనే మరోవైపు మీడియం సినిమాలు కూడా చేస్తున్నాడు. క్రాక్ సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి విలన్ గా ఎంట్రీ ఇచ్చిన సముద్రఖని.. ఇదివరకు శంభోశివశంభో లాంటి సూపర్ హిట్ సినిమాలను డైరెక్ట్ చేసాడు. ప్రస్తుతం ఇండస్ట్రీలో ఆయన హాట్ టాపిక్ గా మారారు.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989